### భార్య పెట్టిన కండిషన్ ను ఇప్పటికీ పాటిస్తున్నాను

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో 2005లో వచ్చిన 'అతడు' చిత్రం ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాను జయభేరి ఆర్ట్స్ బ్యానర్ పై ప్రముఖ నటుడు మురళీమోహన్ నిర్మించారు. ఇప్పుడు టాలీవుడ్ లో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తుండడంతో, అతడు మూవీని కూడా కొత్త హంగులతో మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


### గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు

సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఇవాళ గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "నేడు గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను.


సూర్యాపేట | ఆదివారం | 27-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:128 | పేజీలు: 4 | వెల: రూ.1/-



బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం

## చేస్తోంది

- వారి వ్యవహారం పార్టీలో చర్చిస్తామన్న రఘునందన్ రావు
- కేటీఆర్, సీఎం రమేశ్ వ్యవహారంపై స్పందించిన రఘునందన్ రావు
- ఇద్దరు కేంద్ర మంత్రుల్లో ఒకరు బీసీ ఉన్నారని గుర్తు చేసిన ఎంపీ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ మధ్య చోటుచేసుకున్న పరస్పర ఆరోపణలపై తెలంగాణ బీజేపీ లోక్‌సభ సభ్యుడు రఘునందన్ రావు స్పందించారు. ఈ విషయాన్ని పార్టీలో చర్చిస్తామని ఆయన తెలిపారు. కేటీఆర్, సీఎం రమేశ్ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్‌కు చెందిన కంపెనీకి వేల కోట్ల ప్రాజెక్టును కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై స్పందించిన సీఎం రమేశ్, తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేస్తాయనే భయం కేటీఆర్‌ను వెంటాడుతోందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రఘునందన్ రావు పై విధంగా స్పందించారు. అంతేకాకుండా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని రఘునందన్ రావు విమర్శించారు.



ఎక్కడా లేని దిక్కుమాలిన రాజకీయం

## తెలంగాణలో జరుగుతోంది

- బీజేపీ, రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రేవంత్ రెడ్డి బావమరిదికి బీజేపీ ప్రభుత్వం అమృత్ కాంట్రాక్టు ఇచ్చిందన్న కేటీఆర్
- బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోడ్ కాంట్రాక్టు ఇచ్చిందన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్.. ఇద్దరి బాగోతాన్ని బయటపెట్టానన్న కేటీఆర్

హైదరాబాద్,జూలై26,(నిజం చెపుతాం) దేశంలో ఎక్కడా జరగని అవినీతిపూరిత రాజకీయ కుమ్మక్కు తెలంగాణలో జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1,137 కోట్ల అమృత్ కాంట్రాక్టు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయం, దౌర్భాగ్యపు దందా ఇంకొకటి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరి బాగోతాన్ని తాను బయటపెట్టడంతో వారిద్దరూ కుడితిలో పడిన ఎలుకలా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు వేస్తున్నారని, దానికి రూ. 1,660 కోట్ల కాంట్రాక్టు అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. హెచ్‌సీయూ భూములు తాకట్టు పెట్టి రూ. 10 వేల కోట్లు దోచుకున్న దారుణమైన పనికి సహకరించినందుకు ఒక రోడ్డును సృష్టించారని ఆరోపించారు. తాను ఇదివరకు చెప్పింది ఇప్పుడు నిజమైందని వ్యాఖ్యానించారు. ఆ పార్టీల దొంగతనం బయటపడటంతో ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు పనికిరాని కట్టుకథలు చెబుతున్నారని ఆరోపించారు.

వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండో

## రాజధానిగా చేద్దాం

- వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన మంత్రి కొండా సురేఖ
- మామునూరు విమానాశ్రయానికి నిధులు కేటాయించినట్లు వెల్లడి
- రెండో రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేయాలని సూచన
- మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్,జూలై26,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా చేద్దామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా ప్రగతికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి ఈ కీలక సూచనలు చేశారు. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. మామునూరు విమానాశ్రయానికి నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విమానాశ్రయానికి అవసరమైన పనులపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. వెటర్నరీ ఆసుపత్రులను కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని మంత్రి అన్నారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు.




కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన

## పంథాను మార్చుకుంది

- తెలంగాణ జాగృతి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

- తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమంలో కవిత కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ యాసను హేళన చేసిన వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించామని వెల్లడి
- నేర్చుకుంటూ, మార్చుకుంటూ వెళ్లే వాడే నాయకుడు అవుతాడన్న కవిత
- మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం

హైదరాబాద్,జూలై26,(నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమ సమయంలో మన యాసను అవహేళన చేసిన వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలని తాము భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకున్నట్లు ఆమె వెల్లడించారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఎల్లప్పుడూ కొత్తగా ఆలోచిస్తేనే సంస్థలు మనుగడ సాగిస్తాయని, ఎవరూ కూడా నాయకత్వ లక్షణాలతో జన్మించరని ఆమె అన్నారు. నేర్చుకుంటూ, మారుతూ ముందుకు వెళ్లేవారే నాయకులు అవుతారని, పాత పద్ధతుల్లో కొనసాగేవారు నాయకులు కాలేరని ఆమె స్పష్టం చేశారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాలలో తెలంగాణ 11వ స్థానంలో ఉందని ఒక సర్వేలో తేలిందని కవిత గుర్తు చేశారు. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా విమర్శలు చేయడం నేర్చుకోవాలని ఆమె సూచించారు. ఇతరులను దూషిస్తున్నారంటే వారి వద్ద తగినంత సమాచారం లేదని అర్థమని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ ఎప్పుడూ ఎంపీగానో, ఎమ్మెల్యేగానో లేరని, కానీ ఆయన ఇప్పటికీ మనకు గుర్తుంటారని ఆమె వ్యాఖ్యానించారు.

## ఉత్తమ శిక్షణ సంస్థగా ఎంసీఆర్డీని నిలపాలి

- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి గ్రామ అధికారి వరకు శిక్షణ ఇవ్వాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, జూలై 26: దేశంలోనే అత్యుత్తమ శిక్షణ సంస్థగా ఎంసీహెచ్ఆర్డీని నిలపాలని, ఇందుకోసం సంస్థకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా పురోగతి సాధించాలని, అప్పుడే ఆశించిన స్థాయిలో సంస్థ ఎదుగుతుందని భట్టి అభిప్రాయపడ్డా రు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగం (ఎంసీఆర్డీ) గవర్నింగ్ బాడీ సబ్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కమిటీ సభ్యులు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంసీఆర్డీ డైరెక్టర్ జనరల్ శాంతికుమారి, అధికారులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సం స్థకు చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఉన్నతాధికారి అధిపతిగా ఉన్నారని, అధికారులు, సిబ్బంది వారి సేవలను వినియోగించుకోవాలని సూ చించారు. పరిపాలనలో దేశంలోనే మొట్టమొదట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పూర్తి స్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగా ణ ఎదగాలని, అందుకు తగిన విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఎంసీఆర్డీ పై దృష్టి సారించలేదని, ఇకనుంచి ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్ కమిటీ సమావేశం అవుతుందన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులకు

## ప్రభుత్వం పచ్చజెండా

ఉపాధ్యాయ లోకానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత ఫైలుపై సంతకం చేశారు. దీనితో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. రానున్న రెండు రోజుల్లో దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.




భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన

## గోదావరి నీటిమట్టం

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి.



# అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- విద్యార్థులకు త్వరలో హాస్టల్ వసతి సౌకర్యం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




డిండి, జులై 26, నిజంచెపుతాం : డిండి అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్లో చేరినవిద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించబడుతాయని, అందుకు కావల్సిన భవణ నిర్మాణ స్థలాన్ని పరిశీలించాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ, కొత్తగా ఎర్పాటైన అడ్వాన్స్ టెక్నాలజి సెంట ర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లో ఎర్పాటు చేసిన మిషనరీలనుపరిశీలించారు. అడ్మిషన్ల ఆదితర వివరాలను ప్రిన్సిపాల్ రాదకృష్ణను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్ల భర్తికై ప్రత్యేక చొరవ చూపాలని, అవసరమైతే ఆయా పాఠశాలలకు వెల్లి విద్యాచరులను కోర్సులు గురించి క్షుణ్ణముగా వివరించి అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఐటిఐలో నిర్వహిస్తున్న బ్యాచ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు . హాస్టల్ సౌకర్యం కల్పిస్తే అడ్మీషన్లు పేరిగే అవకాశాలున్నాయని ప్రిన్సిపాల్ కోరడంతో స్పందించిన కలెక్టర్ అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్లో ప్రవేశం పొందే విద్యార్థులకు హాస్టల్ భవణ నిర్మాణానికి గాను బాలురు, బాలికలకు వేరువేరుగా వసతి గృహాలు నిర్మించేందుకు 5 ఎకరాల స్తలాన్ని చూడాలని ఆమె రెవిన్యూ అధికారులను ఆదేశించారు. చుట్టపక్కల ఉన్న భవనా లను, స్తలాల వివరాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం మం డల పరిషత్ కార్యాలయంలో అదికారులతో, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అక్కడి నుండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను తనిఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. పి వెంకన్న, ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ,కె. కృష్ణయ్య, ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీను రామావత్,సహాయ శిక్షణ అధికారి తదితరులు పాల్గోన్నారు.

# డిండి ప్రాజెక్ట్ నీటివిడుదలకు ఆయకట్టు రైతుల తీర్మాణము



డిండి జులై 26, నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్ట్ నీటి విడుదలకు మండల కేంద్రంలోని ఇన్స్పెక్షన్ బంగ్లా గెస్ట్ హౌస్ లో శనివారం ఆయకట్టు రైతులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రైతులు ఇరిగేషన్ అధికారులతో సమావేశమై వానాకాలం (కరీఫ్ )వరి పంట సాగు నిమిత్తం నేటి విడుదలకు ఏకగ్రీవం తీర్మానించారు. ఈ సందర్భంగా పత్రిక ప్రతినిధులతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి ఎలమంద, అసిస్టెంట్ ఇంజనీర్ అధికారి రమేష్, మాట్లాడుతూ రైతు తీర్మానము జిల్లా అధికారులకు పంపించి నీటి విడుదలకు సన్నాహం చేస్తామని తెలిపారు ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 17 అడుగులు బాగా మొత్తం నీటి నిలువ 36 అడుగులు ఈనెల 30వ తేదీన నీటి విడుదలకు శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా జరుగుతుందని వారు తెలిపారు ఈ సమావేశంలో రైతులు దొంతినేని వెంకటేశ్వరరావు, కురుమారెడ్డి, రుక్మారెడ్డి, తుమ్ నాగార్జున రెడ్డి, ఏమి రెడ్డి వెంకట్ రెడ్డి, తూమ్ బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి,మైనుద్దీన్, గోపాల్ రావు, లక్పతి నాయక్, పునీత్ రెడ్డి, పొలం లక్ష్మణ్, గడ్డమీది సాయి తదితరులు పాల్గొన్నారూ

# బోనం ఎత్తిన సరస్వతి విద్యాలయ విద్యార్థులు

**- గ్రామ దేవతలకు బోనం సమర్పించిన విద్యార్థులు**



ఆత్మకూర్(ఎం) జులై 26 (నిజం చెపుతాం) శ్రావణ మాసం సందర్భంగా అంబరన్నంటిన బోనాల పండుగ ఉత్సవాలు మండల కేంద్రం లోని సరస్వతి విద్యాలయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు గ్రామంలో బోనాలతో ఊరేగింపు అనంతరం గ్రామదేవతలైన ఎల్లమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి పోచమ్మ తల్లి దేవతలకు బోనాలు సమర్పించినారు.విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి వేషధారణలో మరియు పోతురాజు వేషధారణలో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ వర్షాలు బాగా రావాలని పాడి పంటలు బాగుండాలని అన్నారు. ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ బోనాల పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య , ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, య ు ా స ి న ్ , స ు ం ద , ా ర ు ర ్ , లలిత,సంతోష,మహేశ్వరి,సంధ్య,మాధవి,కృష్ణవేణి,గంగా,లక్ష్మి , ఉపేంద్ర, రేణుక,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తాం



డిండి, జూలై 26, నిజంచెపుతాం: అనర్హులకుఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని జిల్లా పరిపాలన అధికారి(కలెక్టర్) ఇలా త్రిపాఠీ హెచ్చరించారు. డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా నిర్వ హించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా అనర్హులు ఉన్న ట్లయితే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా తయారీలో పంచాయతీ కార్యదర్శులుసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీరియస్, క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఇండ్లకు సిఫారసు చేయాల న్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 వచ్చి మం జూరైన ఇండ్లను తక్షణమే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. మండలంలో ఎల్ 3 జాబితా పై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఇల్లు మంజూరై కట్టుకు నేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని మహిళలకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అలాంటి వారి జాబితాను తక్షణమే సమర్పించాలని ఆదేశించారు .ఇల్లు మంజూరై నిర్మించుకునేందుకు ఇష్టం లేని వారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ఛత్రు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# కార్మికుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ ఎట్టయ్య జ్ఞాపకార్థం సభ



ఆలేరు జూలై 26 (నిజం చెపుతాం) సీపీఎం సీనియర్ నాయకుడు ఆలేరు మండల ప్రజా పరిషత్ మొట్టమొదటి అధ్యక్షులు,ప్రజా ఉద్యమాల పితామహుడు కామ్రేడ్ సూదగాని ఎట్టయ్య 17వ వర్ధంతి సభ ఆయన స్వగ్రామమైన శర్బనపురంలో జులై 26న ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ అధ్యక్షత వహించారు.సభ ప్రారంభానికి ముందు సీపీఎం సీనియర్ నాయకుడు సూదగాని సత్యరాజయ్య జెండా ఆవిష్కరించారు.అనంతరం జరిగిన వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కామ్రేడ్ ఎట్టయ్య ఈ ప్రాంత ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన మహానుభావుడని కొనియాడారు.వెట్టి చాకిరి నిర్మూలన,దొరల దోపిడీ వ్యతిరేక పోరాటాలు,వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం వీధి నాటకాలు,కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరచిన వారిగా ఎట్టయ్య పాత్రను ఆయన గుర్తు చేశారు.ఆలేరు మండలంలో ఎంపీపీగా ఎన్నికై అభివృద్ధికి కృషి చేసిన ఘనత కూడా ఎట్టయ్యదే అని పేర్కొన్నారు.ఈ సభలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు,గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు,పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్,రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య,ఎట్టయ్య సతీమణి సూదగాని చంద్రకళ,సీఐటీయూ పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్,మాజీ సర్పంచులు నర్సయ్య,శ్రీహరి,గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,రైతు సంఘాల నాయకులు,విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.వా

# ఆగస్టు 7న ఛలో గోవా గోడ పత్రికల ఆవిష్కరణ

**- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు.**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:జూలై 26(నిజం చెపుతాం)ఆగస్టు 7న గోవాలో జరగబోయే అఖిల భారత ఓబీసీ 10వ జాతీయ ఓ.బిసి మహా సభను విజయవంతం చేయాలని శనివారం రోజు బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బైపాస్ వద్ద వివేరా హెూటల్ లో నిర్వహించిన పత్రికల ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై చేతుల మీదుగా "ఛలో గోవా" గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు,జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సంబేశ్,భువనగిరి నియోజక వర్గం బీసీ సంఘం నాయకులు సాబన్కార వెంకటేష్, వలిగొండ మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక చారి,తుర్కపల్లి మండలం అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, బీబీనగర్ మండల నాయకులు దొంతబోయిన మైపాల్, తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది...

**- పూర్వ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి**



ఆత్మకూర్(ఎం) జులై 26(నిజం చెపుతాం) కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ ఉద్యోగ విరమణ పొందరు ఈ ఆత్మీయ సమ్మేళనము కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ శాస మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉద్యోగ విరమణ పొందిన మిర్యాల దామోదర్ ని శాలువాలతో సన్మానించారు.అనంతరం అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో టీచర్లు,లెక్చరర్లు నేర్పిన విద్య సమాజంలో ఎంతో గొప్పది ఉపాధ్యాయ వృత్తి దేశానికి ఎంతోమంది మేధావులను అందించిన టీచర్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో టిఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, హెచ్ సి యు హెచ్ ఓ డి తెలుగు డా, పిల్లలమర్రి రాములు, యాదాద్రి జిల్లా విద్యశాఖధికారి కె, సత్యనారాయణ, ఆత్మకూరు మండల విద్యఅధికారి కె, మహాదేవరెడ్డి విజ్ఞాన దర్శిని ఫౌండర్ అధ్యక్షులు తాటి రమేష్, కడారి సాంబశివుడు,టి ఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, మెతుకు సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు మిర్యాల దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి, టి ఎస్ యూటిఎఫ్ ఆత్మకూరు శాఖ అధ్యక్షులు ఎ,ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శి, డి రవి, పిఆర్టీయూ అధ్యక్షులు యం లక్ష్మణ్, డిటిఎఫ్ అధ్యక్షులు ఎస్, అశోక్ రెడ్డి, టియూ పిఎస్ అధ్యక్షులు కె, శ్రీధర్ కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య మాజీ వైస్ ఎంపీపీ, పద్మ పాపయ్య ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.వా

# డిండి మండల కేంద్రంలో ఉపాధ్యాయుని ఆత్మహత్య




డిండి జులై 26, నిజంచెపుతాం డిండి మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న దురదృష్ట సంఘటన శనివారం చోటుచేసుకుంది. దిండి మండలంలోని మండల ప్రాథమిక పాఠశాలలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుడు జాజుల అనిల్ తండ్రి సామేలు వయస్సు 53 సంవత్సరాలు మండల కేంద్రంలోని అద్దె ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం కేసు దర్యాప్తు చేస్తూ పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండకు పంపిస్తున్నట్టు డిండి మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

# దుందుబి జోరు.. డిండిలోకి నీరు.. డిండి ప్రాజెక్టు లో జల కళ..

**- జోరుగా ప్రవహిస్తున్న దుందుభి నది.**




డిండి జులై 26 నిజంచెపుతాం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షానికి తోడు కేఎల్ఐ(కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్) పథకము ద్వారా వస్తున్న నీటితో దిగువకు దుందుబి వాగు పరవళ్లు తొక్కుతోంది. డిండి ప్రాజెక్టులోకి వరద భారీగా వచ్చి చేరుతుంది ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 36 అడుగులు కాగా శనివారము సాయంత్రము సమయానికి 17 అడుగుల వరకు ఉన్నాదని ఇరిగేషన్ ఏఈ సాయికుమార్ తెలిపారు శనివారము మరియు ఆదివారము సెలవు దినము కాబట్టి శ్రీశైలము వెళ్లే పర్యాటకులు డిండి ప్రాజెక్టు వచ్చు నీటిని విక్షేసించి సంతోషము వ్యక్తము చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వలిగొండ జూలై 26 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యముతో మరణించిన నల్ల సాయిలు కుటుంబాన్ని శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేసిన అరూర్ డెవలప్మెంట్ కమిటీ చైర్ పర్సన్ సిఎస్ రెడ్డి ఐదు వేల రూపాయలు, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి ఐదు వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జినుకల దానయ్య బండారు నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, ఆవుల బిక్షపతి, ఆవుల స్వామి, ఆవుల అంజయ్య, జినుకల యాదయ్య, బాలరాజు, బాలనరసింహ, జినుకల దానయ్య, ఆవుల స్వామి, ఆవుల అంజయ్య, బండి రవి, కుమార్, నిమ్మల రవి కుమార్, కసిరబోయిన అంజయ్య, జక్కుల లక్ష్మయ్య, మర్రి నాగరాజు, ఎర్ర మహేష్, ఓరుగంటి రామచంద్రం, బోగారం రామదాస్, నిమ్మల రవి, మర్రి రామచంద్రం, జినుకల వెంకటేష్, సంగి నాగయ్య, మొదాల రాములు, జక్కుల ఐలయ్య, సింగనబోయిన కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దగాని సరిత కు డాక్టరేట్



వలిగొండ జూలై 26 (నిజం చెపుతాం) మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన సరిత సిద్దగానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం డాక్టరేట్ ప్రకటించింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖకు 'తెలుగు కథల్లో శ్రామిక స్త్రీ జీవన చిత్రణ' అనే అంశంపై సరిత పిహెచ్.డి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. బాల్యం నుండే సాహిత్యం పట్ల ప్రత్యేక ఆసక్తికలిగిన సరిత గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ పూర్తిచేసి పట్టుదలతో డాక్టరేట్ పట్టా సాధించారు. ఒక మహిళగా అట్టడుగు మహిళల సమస్యలను అంశంగా తీసుకొని పరిశోధనలో సరిత చేసిన కృషి అభినందనీయమని ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య సెక్రటరీ జనరల్ ఎం.వి గోనారెడ్డి, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.కూరెళ్ల విఠలాచార్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఉన్నత విద్య నోడల్ అధికారి, రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులుప్రొఫెసర్ రహత్ ఖానం, ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి, హై కోర్టు అడ్వకేట్ ఎం.విప్లవ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా డిగ్రీ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డా.కిషన్, సాహితీ ప్రముఖులు డా. బకరం నర్సింహ, డా.కృష్ణ కౌండిన్య, మునాసు వెంకట్, డా.నర్రా ప్రవీణ్ రెడ్డి, డా. సాగర్ల సత్తయ్య, గొడితాల వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల ఆనంద్, కస్తూరి ప్రభాకర్ తదితరులు సరితను అభినందించారు. నల్లగొండలో నివాసం ఉంటున్న సరిత ప్రస్తుతం కస్తూర్బా విద్యాలయం చండూరులో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు.వా

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ హనుమంతరావు.**



తుర్కపల్లి, జులై 26(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడారు.ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలన్నారు.ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ తీసుకొని ఇండ్ల పనులు చేపట్టాలన్నారు.అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు.నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమచేస్తుందన్నారు.లబ్ధిదారులు ఇంటి పనులు వేగంగా పూర్తి చేసి గృహ ప్రవేశం చేపట్టాలన్నారు.అయన వెంట ఎంపీడీఓ గితారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింహ, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఎన్నికలపై అవగాహన కార్యక్రమం





వలిగొండ జూలై 26 (నిజం చెపుతాం) మండల పరిధిలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ పై అవగాహన, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో పాఠశాల నందు మాక్ ఎలక్షన్స్ ను నిర్వహించారు. ఈ ఎలక్షన్స్ నిర్వహణ బాధ్యతను ఉపాధ్యాయులు సతీష్ రాజ్, ప్రసన్న, సవిత, హేమలత నిర్వహించారు. హెడ్ బాయ్ గా షరీఫ్ బాబా, హెడ్ గర్ల్ గా మయూరి ఎన్నికయ్యారు. మరియు హౌస్ కెప్టెన్లను ఎన్నుకోవడం జరిగింది. సాధారణ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో అదే విధంగా అన్ని రకాల ఏర్పాట్లతో నిర్వహించడంపై విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇలాంటి మాక్ ఎలక్షన్స్ ద్వారా తాము భవిష్యత్తులో మంచి ఓటరుగా మరియు నాయకులుగా మారడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంపై స్పందిస్తూ ప్రిన్సిపాల్ రైసున్నిసాబేగం ఇది విద్యార్థులలో మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్త్రోషల్ డిపాట్మెంట్ కు, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వలిగొండ జూలై 26 (నిజం చెపుతాం) మండలంలోని ఆరూరు గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పిట్టల యాదమ్మ 40 వేల రూపాయలు, మన్యం శంకరయ్య 12 వేల రూపాయల చెక్కులు శనివారం వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ రావుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, ఆరూరు మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, కాంగ్రెస్ నాయకులు, ఆవుల సత్యనారాయణ, ఆవుల అంజయ్య, ఓరుగంటి రామచంద్రం, మర్రి నాగరాజు, నిమ్మల రవి, జినుకల చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



కోదాడ, జూలై 26 ( నిజం చెపుతాం ) ఆజాద్ నగర్ లో గల గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా "మొక్కలు నాటే కార్యక్రమం" నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పచ్చదనానికి, ప్రకృతికి ప్రేమను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.సుసీలాబాయి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మనం నాటి ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి,అని తెలియజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామూహిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ పట్ల చైతన్యాన్ని కలిగించింది అని అన్నారు.ం

# రాబోయే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీలను అత్యధిక మెజారిటీతో గెలిపింకోవాలి





మోటకొండూరు: జూలై 26(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానిక ఎన్నికల కార్యశాల బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల ప్రభారీ బందరపు లింగస్వామి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల ఎంపీటీసీ,జడ్పీటీసీ ఆశవహులను గుర్తించడం జరిగింది. పార్టీ కార్యకర్తలు అభ్యర్థుల గెలుపు కోసం స్థానిక ఎన్నికల్లో పట్టు కొమ్మలుగా పని చేయాలని అని అన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు పిసరి తిరుమల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు తండ కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,గాజుల బాలరాజు,జిల్లా ఎస్ సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి,మండల ప్రధాన కార్యదర్శి మల్గా అశోక్,మండల కార్యదర్శి సీసా సత్యనారాయణ,కోశాధికారి సుల్తాన్ మహేందర్,బీసీ మోర్చా మండల అధ్యక్షులు కట్కామోజు మహేష్,ఎస్ సీ మోర్చా మండల అధ్యక్షులు బోడ హరికృష్ణ,మండల సీనియర్ నాయకులు పల్ల జితేందర్ రెడ్డి,రేగు మల్లేష్,అలేటి నాగరాజు,బాల్ద నర్సింహా,బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్,రేగు నాగరాజు,జీవికలపల్లి శ్రీను,పైళ్ల వెంకట్ రెడ్డి, గాజుల బంగారి,మల్లం కృష్ణ,సోపర్రి సాయి కుమార్,చిన్నం రమేష్,పూర్మా తిరుమలేష్,గావల గణేష్,నుచు క్రాంతి కుమార్,సీనియర్ నాయకులు కొత్తపేట స్వామి,చాడ కొండల్ రెడ్డి,రేగు శ్రీశైలం,పిసరి వెంకట్ రెడ్డి,గుత్తా నిశాంత్ రెడ్డి,శనిగరం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట,జూలై 26(నిజంచెపుతాం) అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలంలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.సాదువెల్లి గ్రామంలో రూ.12 లక్షలతో అంగన్వాడి భవనం,సైదాపురంలో రూ.45 లక్షలతో సీసీ రోడ్లు, గౌరాయపల్లి రూ.12 లక్షలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ, మాసాయిపేట లో రూ. 6 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ, కాచారంలో రూ.7 లక్షలతో సీసీ రోడ్,డ్రైనేజీ, మల్లాపురంలో అంగన్వాడి,సీసీ రోడ్లు,డ్రైనేజ్, జంగంపల్లిలో సీసీ రోడ్డు, డ్రైనేజీ, దాతర్ పల్లి లో ఎస్సీ కమ్యూనిటీ హాల్, స్కూల్ ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బీర్ల శంకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మంగ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు పులుగం రవి, సుంకే ప్రసాద్, డొంకెన గణేష్, బేతి గోపాల్ మరియు పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్ రావు,పాండురంగం, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

***విద్యార్థి సంజనశ్రీ ని పరామర్శించిన ఎమ్మెల్యే...***

మండలంలోని సాధువెల్లి గ్రామానికి చెందిన డొంకిన బాలరాజు బాలమణి దంపతుల కూతురు సంజనశ్రీ (14) ఆరోగ్య సమస్యతో బాధపడుతుండగా శనివారం వారి నివాసానికి వెళ్లి విద్యార్థిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి

**- స్థానిక ఎన్నికల ప్రభారీ కొప్పుల యాదిరెడ్డి**



ఆత్మకూర్(ఎం) జులై 26(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎన్నికల ప్రబారి కొప్పుల యాదిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని స్థానాలకు భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు స్థానిక ఎన్నికలలో బీజేపీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్లమెంటు నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య,జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ దయ్యాల కుమారస్వామి,మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి,బిజెపి నాయకులు బండారి సత్యనారాయణ, తడిసిన మల్లారెడ్డి బండ సోమయ్య నాగం సత్తిరెడ్డి,మేడి సాగర్ బూడిద నర్సింహా,ఆకుల సత్తయ్య డి,వినోద్ బండ శీను, ఏ రాఘవరెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి ఎండి అబ్బాస్,బబ్బురి వీరస్వామి, బబ్బురి శివలింగం లోడి వెంకటయ్య,లోడి బద్రి,పొడుగు వెంకటేష్ బీజేవైఎం నాయకులు పైల ప్రశాంత్,మజ్జిగ నరేష్ లోడి మహేష్ బండారు సాయి బొజ్జ ,పవన్ తదితరులు పాల్గొన్నారు

# వెంకటయ్య కు నివాళులర్పించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, నాయకులు

**- ఫణిగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 రూపాయల తక్షణ ఆర్థిక సహాయం**

**- కాంగ్రెస్ నాయకులు జంగిలి ఉపేందర్ రావ్ 3000. వేల రూపాయలు, 50 కేజీల రైస్ ఆర్థిక సహాయం**





నాగారం జులై 26.నిజం చెపుతాంమండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కడారి వెంకటయ్య శుక్రవారం మృతిచెందగా శుక్రవారం నైట్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, మరియు ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వివిధ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఫణిగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయలు, కాంగ్రెస్ నాయకులు జంగిలి ఉపేందర్ రావ్ 3000 రూపాయలు, మరియు 50 కేజీల రైస్, తక్షణ సహాయం అందించినారు. నివాళులర్పించిన వారిలో ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కశిరెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి, మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, గట్టు లక్ష్మీకాంత్, పంది అవులయ్య, మందుల వెంకన్న, బత్తుల కరుణాకర్, జంపాల రవి,గుంత కండ్లఅశోక్ రెడ్డి, నాగు వెంకన్న, కల్లెట్టపల్లి రాములు, పేరుమల జాన్ వెస్లీ, సంజీవరెడ్డి, తిగుళ్ళ వెంకన్న, సురేష్, ఎస్ కే రఫీ, నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, జంపాల రాజు, మామిడి మల్లయ్య, సట్టు వీరయ్య, చిలుకూరి మణికుమార్, శోభన్, వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# మాచిరెడ్డిపల్లి గ్రామస్తుడికి వృక్షశాస్త్రంలో డాక్టరేట్

నాగారం జులై 26 నిజం చెపుతాం నాగారం మండలం మాచిరెడ్డిపల్లిగ్రామం నుండి ఉస్మానియా యూనివర్సిటీ నుండి వృక్షశాస్త్రం లో డాక్టరేట్ పొందిన చిప్పలపల్లి సోమశేఖర్ .చిన్నతనం నుంచే పేదరికాన్ని కుల వివక్షతను ఎదుర్కొంటూ వాటిని నిర్మూలించుకుంటూ తనకు పేదరికం , కుల వివక్షత తన ఎదుగుదలకు అడ్డంకులు సృష్టించిన వాటిని తట్టుకొని, చిన్నతనంలోనే తన తండ్రిని కోల్పోయిన, పట్టుదలతో చదువును ఏనాడు కూడా విస్మరించలేదు చదువుతో పాటు విద్యార్థిగా ఉద్యమ అధినాయకుడుగా నిత్యం జ్ఞాన శ్రామికుడు లాగా పోరాటం చేస్తూ తను జ్ఞానాన్ని సమాజానికి నిత్యం చేరవేస్తూ చైతన్య పరుస్తూ సమాజాన్ని మేలుకొలుపుకునే బాధ్యతను తన భుజాలపై మోస్తూనే, అదే విధంగా తన కుటుంబ బాధ్యతలను కూడా ఏనాడు కూడా విస్మరించకుండా వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా



యూనివర్సిటీలో తన పరిశోధనలు పూర్తి చేసి వృక్షశాస్త్రంలో అవార్డు పొందిన చిప్పలపల్లి సోమశేఖర్ పలువురు గ్రామస్తులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు

# మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం

హుజూర్ నగర్ జులై 26 నిజం చెబుతాం న్యూస్ హుజూర్ నగర్ తిలక్ నగర్ 14 15 వార్డులలో నిర్మిస్తున్న ఎయిర్టెల్ టవర్ వివాదాస్పదంగా మారింది. సామాన్య ప్రజల భవిష్యత్తు కార్య రచనకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నటువంటి ఎయిర్టెల్ టవర్ విషయమై వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురై అయోమయ స్థితిలో ఎలా జీవనం సాగించాలో తెలవక ఎయిర్టెల్ టవర్ రేడియేషన్ వల్ల జరిగే ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో అర్థం కాక అయోమయ స్థితిలో తిలక్ నగర్ వాసులు చింతిస్తున్నారు. కానీ స్థలం యజమాని పొనుగుపాటి అశోక్ ప్రజల పడే మానసిక ఇబ్బందులను ఏ మాత్రం ఆలోచించకుండా తన స్వలాభం కోసం ఎంతమంది జీవితాలు నాశనం అయిపోయిన తనకు ఎటువంటి సంబంధం లేదని అహం భావం వ్యక్తం చేసినారు. ఇట్టి విషయమై లితిలక్ నగర్ ఎస్సీ ఎస్టీ యువకులు ప్రజలు చాలా ఉత్సాహంగా అచ్చట నిర్మించే ఎయిర్టెల్ టవర్ ను నిలుపుదల చేయుటకు ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారని



తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో కోలపూడి దయాకర్ దగ్గుపాటి బాబురావు కోల్లపూడి చంటి శ్రీనాథ్ కోల్లపూడి కళ్యాణ్ అలవాల నరేష్ మామిడి వసంత్ శిగ సత్యనారాయణ అలవాల ఉపేందర్ కోల్లపూడి కమలాకర్ కుంభ నరసమ్మ కుంభం గోపి వెంకటమ్మ నాయనమ్మ శ్రీను బిక్షం వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యూరియా కొరతపై రైతులకు ఆందోళన వద్దు





నేరేడుచర్ల, జూలై 26(నిజం చెపుతాం న్యూస్): రాష్ట్రంలోని రైతులు యూరియా కొరత ఏర్పడుతుందని ఆందోళన చెందాల్సిన పనిలేదని, కావాల్సిన యూరియా అందుబాటులో ఉందని రాష్ట్ర మార్కెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం నేరేడుచర్ల పీఏసీఎస్, ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర యూనిట్గా తీసుకోని యావరేజ్ గా 9లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచానా వేశాం అని తెలిపారు. ఈ వానాకాలం సీజనల్ లో 7లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రతిప్రాదనలు పంపించగా ఇప్పటికే 6లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరిందన్నారు. మరో లక్ష మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ పరిధిలో 1.52 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రాష్ట్రంలోని పర్టిలైజర్స్ దుకాణాలలో 49,590, సోసైటీలలో 36 వేలు, మార్కెడ్ 5,200, కంపెనీ గోదాంలలో 2500 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఒక్క జూలై నెలలోనే 91వేల మెట్రిక్ టన్నులను సరఫరా అయిందన్నారు. సూర్యాపేట జిల్లలోనే 9,800 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు వెల్లడించారు. ప్రైవేటు వ్యాపారుల నుంచి 2,800, సోసైటీలలో 2,400, మార్కెడ్ ఆధ్వర్యంలో 4,600 మెట్రిక్ టన్నులను తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే యూరియాలో సగం ప్రైవేటు పర్టిలైజర్స్ దుకాణాలకు, మిగిలిన సగం సహకార సంఘాలకు అందిస్తున్నామని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లా మార్కెడ్ మేనేజర్ జ్యోతి, ఏడీఏ రవి, ఏఓ జావిద్, క్లస్టర్ రిజిస్టర్ అధికారి కమల, పీఏసీఎస్ ఇబ్బంది శ్రీనివాస్ వెంకట్ రెడ్డి మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు షరతులు లేకుండ నగదును జమ చేయాలి...

**- బీఎస్పీ ముదిగొండ మండల మాజీ అధ్యక్షులు పల్లెపొంగు రాజశేఖర్**

పాలేరు, జూలై 26 ( నిజం చెపుతాం న్యూస్ )ఇందిరమ్మ ఇండ్ల పనిని ప్రారంభించిన ప్రతి లబ్ధిదారుడికి బిల్లులను మంజూరు చేయాల్సిందిగా బహుజన్ సమాజ్ పార్టీ ముదిగొండ మండల మాజీ అధ్యక్షులు పల్లెపొంగు రాజశేఖర్ డిమాండ్ చేశారు. బేస్ మెంట్ నిర్మిస్తేనే లక్ష రూపాయలు అకౌంట్ లో వేస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం మార్కింగ్ చేసిన ప్రతి లబ్ధిదారుడికి మొదటగా రూ. లక్ష అకౌంటులలో జమ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము షరతులను విధించి లబ్ధిదారులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వము తీసుకొచ్చిన షరతులను ఎత్తివేయాలన్నారు. ప్రభుత్వము విధించిన గడువులలో బేస్ మెట్లు పూర్తి చేస్తేనే నగదు జమ చేస్తామని చెప్పడం లబ్ధిదారులను ఒత్తిడికి గురి చేయడమేనన్నారు. షరతులతో సంబంధం లేకుండా ప్రతి లబ్ధిదారుడికి నగదును జమ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పంచాయతీ కార్యదర్శులను మరియు లబ్ధిదారులను తీవ్ర వత్తిడికి గురి చేస్తున్నాయని అన్నారు. లబ్ధిదారులు నిరుపేదలు కాబట్టి మార్కింగ్ చేసిన వారికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము నగదును అకౌంటులలో వేయాలన్నారు. అలాగే ముదిగొండ మండలం



వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు షరతులతో సంబంధం లేకుండా నగదును ఇవ్వాలన్నారు. లేనిచో బహుజన్ సమాజ్ పార్టీ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో.. ధర్నాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మున్సిపాలిటీలోని 9వ వార్డులో అవగాహాన కల్పిస్తున్న.మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి.**

నేరేడుచర్ల, జూలై 26 (నిజం చెపుతాం న్యూస్): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 55వ రోజు శనివారం 3వ వార్డులోని విద్యానగర్ లో తడిచెత్త, పొడి చెత్త, వేరు చేసి ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారిపైన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, మలేరియా, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా పరిశుభ్రతను పాటించాలని కోరారు. వ్యపారస్తులందరూ ట్రెడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.



శాంతినగర్ లోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యలయ -సిబ్బంది, వార్డు అధికారులు, ఆర్పీలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం కార్యక్రమం

నేరేడుచర్ల, జూలై 26/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేదలకు శనివారం అల్పాహారం వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, దానిలో భాగంగానే సరికొప్పుల నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించగా అల్పాహారం పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, యూసుఫ్, సూరిబాబు, గుండా సత్యనారాయణ, పూర్ణచంద్రా రెడ్డి,నీలా శ్రీనువాసు చిలకరాజు శీను, ధనుంజయనాయుడు, శావయ్య తదితరులు ఉన్నారు.





# పటేల్ ప్రభాకర్ రెడ్డి పార్థిక దేహానికి నివాళులర్పించిన శీతల రోషిపతి



హుజూర్ నగర్ జులై 26 నిజం చెపుతాం న్యూస్ విద్యావేత్త మానవతావాది చదవాలని తపన ఉన్న ఆర్థికంగా పరిస్థితుల వల్ల చదవ లేనివారికి చదువు నేర్పి విద్యను అందించిన మహోన్నతమైన వ్యక్తి పటేల్ ప్రభాకర్ రెడ్డి అని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కొనియాడారు హుజూర్నగర్ లో స్కూలు వద్ద ఆయన మృతదేహానికి పూలదండ వేసి అనంతరం రోషపతి మాట్లాడుతూ చైతన్య గ్రాములు స్కూల్ స్థాపించి 40 సంవత్సరాలు పైగానే విద్య సంస్థ నడిపిన ప్రభాకర్ రెడ్డి, అనారోగ్యంతో హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో గురువారం మృతి చెందినాడు శనివారం పట్టణంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పార్థివ దేహాన్ని సందర్శించుకునేందుకు ఉంచారని ఆ తర్వాత కోదాడలోని వారి సొంత గృహం వద్ద దహన సంస్కారాలు పూర్తయినట్లు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి నా ద్వారా కార్మిక కుటుంబాల పిల్లలు ఆర్థికంగా లేకపోయినా చదువుకోవాలని తపన ఉన్నవారికి నామమాత్రం పీజు తీసుకొని చదువు నేర్పిన వ్యక్తి ఆ రకంగా చదువుకొని ఎదిగిన విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళటం జరిగిందన్నారు. వాళ్ళు ఈరోజు వారి వద్ద విద్యను పొందిన శిష్యులు ఉన్నత స్థాయిలో ఉండి దుఃఖాన్ని ఆపుకోలేక పోతున్నారని, గురువు ఆశయాలు నెరవేర్చాలని అనుకున్నారని ఆయన లేని లోటు తీరనిది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి భార్య కుమారుడు కూతురు మనవళ్లు మనవరాలుమెరెడ్డి దామోదర్ రెడ్డి ఎల్లారెడ్డి ఎక్స్ ఎంపీపీ సౌరరెడ్డి మదన్ గోపాల్ తో పాటు పట్టణ ప్రముఖులు వివిధ పార్టీ నాయకులు ఆయనకి శ్రద్ధాంజలి ఘటించారు

# స్పెషల్ సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జులై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ శుక్రవారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగ న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డిస్టిక్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహను సందర్శించారు. శిశువు సంరక్షణ కేంద్రంను సజావుగ నడపాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ జె. ఉపేందర్ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదు





**- ఇంట్లోకి చేరిన వరద నీరు బాధితుల ఆవేదన**

**- స్పందించిన తహశీల్దార్ సునీతా క్షేత్ర స్థాయిలో పరిశీలన**

పాలేరు, జూలై 26 ( నిజం చెపుతాం న్యూస్) ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో ఉన్న ఫ్లాట్లలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని పిర్యాదు చేయడంతో శనివారం ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ క్షేత్ర స్థాయిలో సందర్శించి అక్రమ నిర్మాణాలు చెపడితే సహించేది లేదన్నారు. అనంతరం న్యూ లక్ష్మీపురం గ్రామం ఎస్సీ కాలనీలో భారీ వర్షానికి వరద నీరు చేరి ఇబ్బందులు పడడంతో పెద్దపొంగు మల్లయ్య - లక్ష్మి మరియు దేవేందర్ ఇళ్లను పరిశీలించారు డ్రైనేజీ సమస్య కారణంగా వరద నీరు ఇళ్లలోకి చేరడంతో దానికి ప్రత్యామ్నాయ మార్గం చూడాలని అన్నారు అనంతరం బాదితులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తహశీల్దార్ ని కోరడంతో అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామని తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ పేర్కొన్నారు వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,ప్రసన్న కుమార్ ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పాల్వంచ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ...





## - విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జులై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (టీజీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్) ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో కార్పొరేట్ దోపిడి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు వర్గ పోరాటాలకు సిద్ధం కావాలి,

## - యర్రా శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు
## - కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా ఉండాలి
## - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్....




తిరుమలాయపాలెం జూలై 26 నిజం చెబుతాం న్యూస్,,కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు గుత్తా పెట్టుబడుదాలకు దాసోహం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతూ దేశ సంపదను కట్టబెడుతున్నాడు దేశానికి కట్టవలసిన సంపన్నుల బకాయిలు 16 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేయటం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక కార్మిక సంఘాలు వర్గ పోరాట నిర్మించి ప్రజలను చైతన్యం చేయాలని ప్రజా చైతన్యం తోటే ఈ దోపిడీ ప్రభుత్వం పతనం అవుతుందని సోషలిస్టు సమాజంలోనే ప్రజల సమస్యల పరిష్కారం అవుతుందని ఆ సమాజ కోసం పోరాటాలు నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు తిరుమలాయపాలెం వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ తిరుమలాయపాలెంలో గజ్జల వెంకటయ్య భవనంలో మండల అధ్యక్షులు నేరుసుల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభలో ఎర్ర శ్రీనివాస్ రావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వం తప్పుడు విధానాల ఫలితంగా దేశం ఆర్థికంగా దివాలా తీస్తుందని తప్పుడు విధానాల అవలంబిస్తున్న కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నం అవుతుంది మరోవైపు లాభాలు వచ్చే ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా ప్రైవేటీకన చేస్తూ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదాని శక్తులకు అప్పజెప్పడం జరుగుతుంది కేంద్రంలో ప్రధాని మోడీ వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఉపాధి హామీ చట్టమును నిర్వీరం చేస్తున్నాడు 2005లో వ్యవసాయ కార్మికులు వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ఈ చట్టాన్ని సాధించుకోవడం జరిగింది ఆనాడు 2 లక్షల కోట్లు కేటాయించి వంద రోజులు ఉపాధి పని కల్పించడం జరిగింది. నేడు 2024లో అధికారం చేపట్టిన నాటి నుండి మోడీ ప్రభుత్వం ఉపాధి పని నిర్వీర్యం చేస్తూ సవరణ సంవత్సరం బడ్జెట్ను తగ్గిస్తూ 2025 సంవత్సరం నాటికి కేవలం 69 వేల కోట్లు మాత్రమే కేటాయించారు దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పని దెబ్బతిని ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలని సంవత్సరానికి ₹200 రోజులు పని దినం కల్పించాలని రోజుకి 800 చొప్పున వేదన ఇవ్వాలని కేంద్ర బడ్జెట్లో 4 లక్షల కోట్లు కేటాయించాలని రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలు చేయాలని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000 ఇస్తామన్న హామీ అమలు చేయాలని మహిళలకు 2500 పథకం వెంటనే అమలు చేయాలని పేదలకు వ్యవసాయ కూలీలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్థలమున్నవారికి ఐదు లక్షలు మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా పరదేశికంగా జరగాలని, సంక్షేమ పథకాలు ఇస్తున్న డబ్బులు పార్టీలో డబ్బులు కావాలి అవి ప్రభుత్వం డబ్బులని ఆయన అన్నారు. పార్టీల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తే సహించేది లేదని నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో అట్లా జరిగితే గల్లబట్టి అధికారులు నాయకులు నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇంకా ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు నంద్ర ప్రసాద్,కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంగిరేకుల నరసయ్య కొమ్ము వెంకన్న రావుల వెంకటరామిరెడ్డి రైతు సంఘం నాయకులు బింగి రమేష్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.

# పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి

## - ప్రైవేట్ స్కూల్లో అధిక ఫీజులు అరికట్టాలి
## - ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు 25 శాతం రాయితీ కల్పించాలి
## - మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ డిమాండ్



భద్రాచలం జులై 26(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక అయ్యప్ప కాలనీలో జరిగింది ఈ కార్యక్రమం దేగల శివ అధ్యక్షన జరిగిందిఈ కార్యక్రమానికి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ హాజరై మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవాలంటేనే భయమేస్తుంద నీ గత ప్రభుత్వంలో సంవత్సరం కాలం స్కాలర్షిప్లు ఆగిపోయిన ఇప్పుడు రెండు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఆగిపోయి మొత్తం మూడు సంవత్సరాల నుంచి పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నార నీ చదువుకోకుండా స్కాలర్షిప్లు రాక ఇంట్లో డబ్బులు కట్టలేక రోజువారి కూలీగా మారారు ఏజెన్సీలో ఉన్న దళితుల పరిస్థితి చాలా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని పేదవాడు చదువుకుంటాని కి కూడా నోసుకొని పరిస్థితి వచ్చినయ ని ఏ ప్రభుత్వం వచ్చిన స్కాలర్షిప్ లేక మూడు సంవత్సరాలు గడుస్తున్నా గాని విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఏద్దాం అన్న ఆలోచన కలగట్లేదని ఇకనైనా పేదరికం పోయే విధంగా చర్యలు చేపట్టాలని ఇంత మట్టుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఎంత దౌర్భాగ్యమో ఆలోచించాలని ఆయన దుయ్యబట్టారు కెసిఆర్ పాలన పునరావృతం అవుతుందని పెద్ద తేడా లేకుండా పోతుందని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అది మన రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకి మంచిదని తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థుల చదువుకి సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో శ్యాము ,నాని ,తేగల రాజు , సాత్విక్ నాని ,దసింబాబు ,శాంతిరాజు, బర్ల రామకృష్ణ శ్రీశాంత్ దేగల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్






బోనకల్,జూలై26,నిజం చెపుతాం బోనకల్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5%ం% అమలు, %ఎ=మీా%, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్,పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.ఆయనవెంట బోనకల్ యస్ ఐ,వెంకన్న,పోలీస్ సిబంది ,ఉన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



బోనకల్ జూలై 26,నిజం చెపుతాం మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో పత్తి పంటను,సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ్ చంద్ర ,మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర పరిశీలనలో భాగంగా రైతులకు పలు సూచనలు ,సలహాలు తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పత్తి పంటలో వడలు తెగులు అనేది సాధారణంగా అక్కడక్కడ కనిపిస్తుంది. వడలు ,తెగులు నివారణకు కొన్ని యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా దీనిని సమర్థవంతంగా అరికట్టవచ్చు. ముందుగా తెగులు సోకిన పత్తి మొక్కలను పీకి పత్తి పంటకు దూరంగా వేయాలి, అదేవిధంగా కాపర్ హైడ్రాక్సైడ్ 2 గ్రాములు, లీటర్ నీటికి కలిపి ఆ మిశ్రమాన్ని మొక్క మొదలు భాగం తడిచే విధంగా వేసుకోవాలి.గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పత్తి పంట దెబ్బతినే అవకాశం ఉంది. కావున రైతులందరూ తమ పొలంలోని నీరు బయటకు వెళ్ళిపోయేలా చిన్న చిన్న కాలువలు చేసుకోవాలి.వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా రైతులందరూ నానో(ద్రవ) యూరియా వాడటం ద్వారా పంట ఉత్పత్తి ,ఉత్పాదకత పెరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ఆటో వాళ్ళ బతుకులు ఆగం




## - అంటూ పలు డిమాండ్లతో ర్యాలీ
## - మహాలక్ష్మి పథకాన్ని సడలించి, తమకు న్యాయం చేయాలని డిమాండ్‌లి
## - మణుగూరు పట్టణంలో ఐదు మండలాల ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ
## - ఆటోలు నడవట్లేదు.. ఆదుకోండి..
## - ఆటోయూనియన్ నిరసన ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జూలై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆటోలు నడవక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, ప్రవేశపెట్టే పథకం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పిన పాక నియోజకవర్గం లోని ఐదు మండలాల ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు మణుగూరు పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు తొలుత మణుగూరు సురక్ష బస్టాండ్ నుంచి అంబే ద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న ఆటో డ్రైవర్లు కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని సముదా యించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు పలువురు మాట్లాడుతూ మహా లక్ష్మి పథకం వల్ల ఆటోలు ఎక్కేవారు లేకపోవ డంతో కుటుంబ పోషణ భారంగా మారింద న్నారు. ఆటోలు నడవకపోవడంతో కిస్తీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలను నమ్ముకొని జీవిస్తున్న తమకు ప్రతీ నెల రూ.2 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ మాటను విస్మరించిందని ఆరోపించారు. తమకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచిముట్టడికి వచ్చిన ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ కదిలేది లేదని భీష్మించారు. దీంతో పోలీసులు వారికి నచ్చజెప్పి పంపించారు. అనంతరం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ఆటో డ్రైవర్ల సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దని, ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందన్నారు. సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. కాగా.. కరకగూడెం మండలంలోని ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు తొలుత కరకగూ డెంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ర్యాలీగా మణుగూరు పట్టణానికి బయలుదేరారు. కార్యక్ర మంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, బయ్యారం, కరకగూడెం, జానంపేటకు చెందిన ఆటోలు, టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు వీరాచారి, సతీశ్ కుమార్, ఆనంద్ మోరియా, భాస్కర్, రామకృష్ణ, లింగమల్లు, భాస్కర్, కోటి, నాగరాజు పాల్గొన్నారు.



# రాయల శ్రీను పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - చాకలి ఎస్సీ సాధన సమితి





భద్రాచలం జులై 26 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాయల శ్రీనుపై పోదాం వీరయ్య, ఆయన అనుచర వర్గం దాడి చేసిన సంఘటనలో శనివారం తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుంచి చాకలి ఎస్సీ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి మరియు రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర నాయకులు మరియు భద్రాచల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో పోదాం వీరయ్య ని ఆయన అనుచర వర్గం రాయల శ్రీను పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నాయకులు భారీ ఎత్తున శనివారం భద్రాచల పట్టణంలో భారీగా ర్యాలీగా వెళ్లి ఏఎస్పీ ఆఫీసులో ఏఎస్పీ,కి వినతి పత్రాన్ని ఇచ్చి అలానే స్థానిక ఎమ్మెల్యే,కి వినతి పత్రాన్ని ఇచ్చి ఉదయం వీరయ్య,ని వారి అనుచర వర్గాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి రాష్ట్ర రజక సంఘం నాయకులు భద్రాచల పట్టణ మండల రజక సంఘం నాయకులు గండేపల్లి హనుమంతరావు బంద్రేవు కొర్రయ్య, కుమారుడు గంగ వెదుళ్ళ శీను,మనుబోతుల చెరువు కాసిం లక్ష్మణ్, రాజమండ్రి అచ్యుత రావు రాము,రాజమండ్రి సాయి, శివ, భాస్కర్, కల్లేపల్లి నాగరాజు కల్లేపల్లి రాంబాబు అప్పనపల్లి శ్రీను ముత్యాలు ఎడారి శివకృష్ణ రాజు భాయ్ కిట్టయ్య పాల్గొన్నారు.

# అధికారులు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం


**- తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలి...**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్...**



భద్రాచలం జులై 26(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక సమస్యలపై అధికారులు స్పందించకపోతే సిపిఎం పార్టీగా ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ బజార్, అంబా సత్రం ఏరియాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అహోబిలం మఠం వెనుక కరకట్టకు ఆనుకొని ఉన్న చెరువు పూర్తిగా నిండిపోయి దాని బ్యాక్ వాటర్ తో చుట్టూ ఉన్న సుమారు 150 కుటుంబాలు ముంపు గురయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. చెరువు నీరు బయటకు వెళ్లే డ్రైను పూడిక తీయకపోవడంతో ఈ ప్రమాదం ఏర్పడిందని తక్షణమే డ్రైను పూడిక తీయించాలని చుట్టూ ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చెరువు నీరు బయటకు పోకుండా ఇండ్లు ముంపు గురయ్యే పరిస్థితిలో ఆనాటి ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్స్ సున్నం రాజయ్య, నాటి సబ్ కలెక్టర్ భవేష్ మిశ్రా ఇతర అధికారులతో మాట్లాడి మణుగూరు సింగరేణి నుండి మోటార్లు తెప్పించి చెరువు నీటిని మొత్తం బయటకు తోడించారని,ఆ ప్రాంతం ముంపు గురికాకుండా కాపాడారని గుర్తు చేశారు. నేడు ఉన్న పరిస్థితిపై స్థానికులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించటం లేదని సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు ఒకపక్క వర్షాలు, మరోపక్క గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి చెరువులోని నీటిని బయటకు పంపించే విధంగా పూడికలు తీయించి, ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవరావు, ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, పార్టీ సభ్యులు హైమావతి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండండి


**- ఉప్పొంగుతున్న పాలేరు వాగు ఇతర పనుల కోసం వాగును దాటే ప్రయత్నం చేయకండి,**



తిరుమలాయపాలెం జూలై 26 నిజం చెప్పుతాం న్యూస్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సు ద్ధ వాగు తండా, ముజాహిద్ పురం, ప్రజలకు రాష్ట్రంలో ఏర్పడిన వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున, సు ద్ధ వాగు తండ గ్రామపంచాయతీ ప్రజలు అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని కోరినారు. వర్షాభాగం ప్రభావంతో గ్రామంలో కురుస్తున్న వర్షాలకు జోరుగా వ్యవసాయ పనులు నడుస్తున్నందున వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటర్లు కు కరెంటు వచ్చే అవకాశాలు ఉన్నాయి, రైతులు తగు జాగ్రత్తలు వహించాలని. గ్రామాలలోని కరెంటు స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వర్షపు నీరు ప్రవహిస్తున్న కాలువలపై మోరీల పై నుండి దాటరాదని, పాడుబడిన పాత ఇండ్ల పక్కన నిలబడరాదని తెలిపినారు, గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలు మరో వారం రోజులు కురిసే అవకాశం ఉన్నందున ముజాహిద్ పురం సు ద్ధ వాగు తండా ప్రజలు గత సంవత్సరం పాలేరు వాగు వరద ఊరికి ఆనుకొని పోవటం జరిగింది,దృష్టిలో పెట్టుకొని పాలేరు వాగు సరిహద్దు గ్రామం ముజాహిద్ పురం సంబంధించిన ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, గత వారం రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు గ్రామంలో అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారూ

# క్లాస్ రూమ్ లలో నీళ్లు.... చదువుడేలా సారు...?

**-ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆవేదన.**
**- పాడైపోయిన బల్బులు, ఫ్యాన్లు, చిత్రపటాలు.**
**- పై కప్పు వల్ల పొంచి ఉన్న ప్రమాదం.**





లోకేశ్వరం,జులై 26 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని బామ్ని కే ప్రాథమిక పాఠశాలలో గత రెండు రోజుల కురుస్తున్న వర్షానికి పైకప్పు సరిగ్గా లేక ప్రతి క్లాస్ రూమ్స్ నీళ్లతో నిండిపోయాయి. కూర్చోడానికి కూడా విద్యార్థులకు స్థలం లేదు. ఎన్నిసార్లు ఉన్నత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు మరియు ప్రధాన ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కనీస అభివృద్ధి పనులకు కూడా నోచుకోలేని చిన్న గ్రామం. క్లాస్ రూమ్ లో చూసిన తల్లిదండ్రులు సైతం ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారు.పిల్లలను ఎలా స్కూలుకు పంపాలని ఆలోచిస్తున్నారు. స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి మరి వారికి నచ్చజెప్పి విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చదివేల చేశారు. ఈ పరిస్థితిని చూసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుని నిలదీస్తున్నారు,పిల్లలని స్కూలుకి ఎలా పంపించాలి ఈ స్కూల్లో కూర్చోడానికి కూడ స్థలం లేకుండా ఉంది, విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకుండా ఉంటే ఎలా అని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి అభివృద్ధి పనులకు నోచుకోలేని స్కూలుగా ఉంది. అసలు ఉన్నత అధికారుల ద్వారా నిధులు స్కూలుకు వచ్చాయా? లేక గత కాలంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ఉపాధ్యాయులే ఆ నిధులను మింగేసారా తెలియదు. కానీ స్కూలుకు మాత్రం ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు. కిటికీలు ఎక్కడి ఎక్కడ విరిగిపోయా, పైకప్పు నుండి నీరు కురుస్తుండడంతో ఫ్యాన్లు, బల్బులు చిత్రపటాలు పాడైపోయాయి. క్లాస్ రూమ్ లో బురదమయం అయ్యాయి. పై కప్పు కూలే ప్రమాదాలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్



**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ సత్యనారాయణ జూలై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కి డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని ఎస్పీ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇందిరమ్మ ఇల్లకు ముగ్గు పోసిన ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి...

**- లబ్ధిదారులు కుటుంబాన్ని చూస్తే సంతోషంగా ఉంది.**
**- కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది.**
**- ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి...**



పాలేరు, జూలై 26 ( నిజం చెపుతాం న్యూస్ )సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నెరవేరుతుందని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అన్నారు. మండల పరిధిలోని వనం వారి కష్టాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లకు ముగ్గు పోసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యలగొండ స్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోస్తూ వారి కుటుంబాన్ని చూస్తే ఎంతో సంతోషంగా ఉందనీ, ఈ సంతోషానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ప్రజా పాలనలో నిత్యం ప్రజల సమస్యలపై, ప్రజల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ముందుకెళుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులందరూ సంపూర్ణంగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసి కుటుంబంతో సంతోషంగా సమాజంలో గౌరవంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లకు పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా పూర్తి చేస్తున్నారన్నారు. భట్టి విక్రమార్క మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అభివృద్ధికి మండల నాయకులు, అధికారులు, మండల ప్రజలందరూ పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో ముదిగొండ మండలాన్ని ముందంజలో ఉంచాలన్నారు.

# అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 26 (నిజం చెపుతాం)ప్రభుత్వం పేద ప్రజలకు నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డులతో అర్హులందరికీ ఉచిత సన్న బియ్యం అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్ తో కలిసి కలెక్టర్ అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అన్నింటికి రేషన్ కార్డులే ప్రామాణికం అని, గత కొద్ది రోజులుగా నూతన రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ కార్డుల ద్వారా ప్రజలందరికీ ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతాయని చెప్పారు. కడెం మండలంలో 966 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 2 వేలకు పైగా రేషన్ కార్డులలో పేర్లు చేర్చడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రజలకు నూతన రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల కుటుంబాలకు లబ్దిచేకూరిందని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వం అందించు అన్ని పథకాల ఫలాలు పొందుతారని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో మరింత మంది ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి ఎన్నో పథకాలను అదనంగా పొందుతారని అన్నారు. పేద ప్రజలందరూ పస్తులు ఉండకుండా నాణ్యమైన ఆహారాన్ని మూడు పూటలా కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కలిగేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పడిగెల భూమన్న భూషణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో పోషకాహార కిట్ల పంపిణీ






భద్రాచలం జులై 26(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గర్భిణీ స్త్రీలు మరియు ప్రసూతి తల్లులకు రోటరీ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహార కిట్ల పంపిణీ.రోటరీ ఇంటర్నేషనల్ సూచించిన "మ్యాటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ మంత్ "పురస్కరించుకొని రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు మరియు ప్రసూతి తల్లులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సేవా కార్యక్రమంలో మొత్తం 60 పోషకాహార కిట్లు పంపిణీ చేయబడ్డాయి. ప్రతి కిట్లో ప్రొటీన్ బాక్స్, ఒక బ్రెడ్ ప్యాకెట్, రెండు ఆపిల్స్ జ్యూట్ బ్యాగులో ప్యాక్ చేసి అందించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్మన్గా రోటేరియన్ డా. జి. భరణి బాబు, వ్యవహరించగా, అయిన డా .రామకృష్ణ,అసిస్టెంట్ గవర్నర్ మహాలక్ష్మి,కార్యదర్శి రోటేరియన్ సీఏ బాల శ్రీకృష్ణ మహేంద్ర, కోశాధికారి పి. హరి ప్రసన్న కుమార్, ప్రెసిడెంట్ ఎలక్ట్ అజీమ్, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డి. బాలాజీ రావు,పాస్ట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గుప్త ముని కేశవ్ రఫీ రావు,జాకరయ్య, అజయ్ కుమార్, విక్టోరియా,నరసింహారావు,రాజశేఖర్ చలపతి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నినాదంతో, సమాజంలోని తల్లుల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ మానవీయ విలువలపై రోటరీ చూపించే నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

# ఛత్రపతి సాహు మహరాజ్ పాలనను నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలి

**- తెలంగాణ బీసీ ఉద్యమ నేత సుంకెట పోశెట్టి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 26 (నిజం చెపుతాం) శనివారం భైంసా పట్టణంలోని పిప్రి కాలిని యందుగల తన నివాసంలో ఛత్రపతి సాహు మహరాజ్ చిత్రపటానికి, పూల మాలలను వేసి గణాంగ రిజర్వేషన్ దినాన్ని జరుపుకున్నారు. ఇ సందర్భంగా తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పోశెట్టి,మాట్లాడుతునేటికి, సరిగ్గా 123వ.సంవత్సరాల క్రితం అనాటి ఛత్రపతి సాహు మహరాజ్ బడుగు బలహీన, వర్గాలకోసం 50.శాతం రిజర్వేషన్ల ను అమలు చేసిన ఘనత సాహు మహరాజ్ కె దక్కుతుందని,కొనియాడారు. కావున నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మహానియుని, అడుగు జాడల్లో వారి సామాజిక స్ఫూర్తిని గ్రహించి కేంద్రం తక్షణమే బీసీల కోసం 42. శాతం రిజర్వేషన్ల ను అమలు జరిపి 9వ. సెడ్యూల్ లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని సుంకేట పోశెట్టి కోరారు ఈ కార్యక్రమంలో,గంగాధర్,నారాయణ,సీను,రాజు తది తరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 26 (నిజం చెపుతాం)జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కడెం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగది వంటి ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని దర్పణాలు పాఠాన్ని బోధించి, పటాలు గీయించారు. విద్యార్థుల దగ్గరుండి జవాబులు తెలుసుకున్నారు. తద్వారా సృజనాత్మకత పెరిగేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ అన్ని తరగతుల్లో కనీసం 15 నిమిషాల పాటు చదవడం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సిలబస్ ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు లక్ష్యంగా ఇప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై విద్యార్థులే స్పందించేలా ప్రశ్నలు అడిగారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ పోస్టర్ల విడుదల టీజీవిపి




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 26 (నిజం చెపుతాం) తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రులను నిర్మల్ కేంద్రంలో గాంధీ పార్క్ ఎదుట రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రైవేటు పాఠశాల ట్రస్మ అధ్యక్షులు చంద్ర గౌడ్ పడాల. మరియు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ విద్యార్థులకు అండగా నిలుస్తూ అనాదికాలంలోనే ప్రశ్నించే గో తకగా పేరు సంపాదించింది తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏకైక జెండాగా పనిచేస్తుందని టీజీవిపి పోరాట ఫలితాంగానే విద్యార్థుల సమస్యలు పరిష్కరించబడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిరంతర పోరాటం చేస్తున్నాం భవిష్యత్తులో కూడా విద్యారంగ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటాం ప్రభుత్వం ఏదైనా సరే విద్యార్థుల పక్షన పోరాటం చేయడమే మా విధి అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సాయి చరణ్ కో కన్వీనర్ సురేష్ రాజ్ కుమార్ . సాగర్ లక్ష్మీనరసయ్య మహేష్ బాబు గణేష్. సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులతో పేదలకు ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అందుతాయి


**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 26 (నిజం చెపుతాం) నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రభుత్వ పథకాలు అన్ని పేదలందరికీ మరింత మెరుగ్గా అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని రైతువేదికలో పలువురు అర్హులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులతో పేదలకు ఎంతగానో లాభం కలుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారుమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, పేదలకు అందరికి సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వ శ్రీకారం చుట్టింది అని చెప్పారు. పేదలందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో జరిగే సభ వాల్ పోస్టర్లు విడుదల






జన్నారం,జులై 26,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో నేడు ఉట్నూరు లోని హెచ్ కె జి ఎం ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య,జనరల్ సెక్రెటరీ వేముల నరసయ్య,జన్నారం మండల అధ్యక్షులు బోడ కిషన్ నాయక్,నిర్మల్ జిల్లా కార్యదర్శి చందం రాజమౌళి, దేవరకొండ సంధ్యారాణి ఆధ్వర్యంలో విడుదల చేశారు.వారు మాట్లాడుతూ నేడు ఉట్నూర్ లో జరిగే సభకు జన్నారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వందలాదిగా తరలి రావాలని భూముల కొరకు ఎన్నో సంవత్సరాలుగా పోరాడుకుంటూ కేసుల పాలై జైళ్ల చుట్టూ తిరిగిన మనందరం కలిసికట్టుగా పోరాడి వ్యవసాయ పోడు భూములను పొందాలని వారు అన్నారు.ఈ సభకు వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం పార్టీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విద్యార్థుల సదస్సు...

శేరిలింగంపల్లి,జులై 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు టిఆర్ఎస్ వర్క్ షాప్ సదస్కు వెళ్లడం జరిగింది మరి విద్యార్థులు రాబోయే తరాలకి భవిష్యత్తుగా ఈ వర్క్ షాప్ లో అలానే బంకచర్ల ఇష్యూ ని పెద్దగా చేద్దాం అని ఒక నినాదం ఎత్తుకున్నాం మరి చూసుకుంటే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శేర్లింగంపల్లి నియోజకవర్గం నుంచి విద్యార్థి నాయకులు హాజరు కావడం జరిగినది టిఆర్ఎస్వి శేర్లింగంపల్లి ఇన్చార్జ్ రాజు యాములవలస, మల్లికార్జున, రాజు వడ్డెరాజ్, మణికంత, అశోక్, కోటేష్, రమణ, జస్వంత్ ఇతరులు పాల్గొన్నారు.




# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన





**- నిరుద్యోగ సమస్యలతో బాధ పడుతున్న మన బోథ్ నియోజకవర్గ యువతి యువకులకు ఆశాజ్యోతి గా నిలిచినా జాబ్ మేళా**

**- సెలెక్ట్ అయిన నిరుద్యోగులకు ఆఫర్ లేటర్లు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

నియోజకవర్గ ప్రతినిధి జులై 26 ( నిజం చెపుతాము ) : నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల బాధను చూసి వారికి ఒక ఉపాధి కల్పించాలన్న ఉద్యేశ్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. వేల సంఖ్యలో నిరుద్యోగులు వచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచిన నిరుద్యోగులకు సంబంధిత కంపనీల ఆఫర్ లేటర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ జాబ్ మేళాకు మొత్తం రిజిస్ట్రేషన్ లు 6448 మంది చేసుకొని ఇంతటి వర్షంలో సైతం 4532 మంది హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు జరిగిన జాబ్ మేళాలో తక్షణమే మొదటి రౌండ్లోనే సెలెక్ట్ అయిన 312 మంది నిరుద్యోగులకుబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నియామక పత్రలను అందజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ యువత అందరికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

**- ముఖ్యమంత్రిపై అసత్య ఆరోపణలు చేసినందుకు ఆగ్రహం**

**- కేశంపేట పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు**




కేశంపేట జులై 25(నిజం చెపుతాం)రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు సంబంధించి కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హీరోయిన్ల ఫోన్లను టాపింగ్ చేయిస్తున్నారని, అదేవిధంగా తన భార్య ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవమానకర రీతిలో వ్యవహరించడం పట్ల శ్రీధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. శాంతికి భంగం కలిగించేలా వ్యవహరించిన అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిసా కరుణాకర్ రెడ్డి, అనసూయమ్మ, నాగేష్, శ్రీకాంత్ రెడ్డి, హరీష్ రెడ్డి ఉన్నారు.

## బిజెపి ఫ్లెక్సీలు చించేసిన దుండగులను పట్టుకొని శిక్షించండి

**- కొత్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**



షాద్ నగర్ జులై 26 (నిజం చెపుతాం)బీ ఈరోజు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా తిమ్మాపూర్, కొత్తూరు రహదారిలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని దుండగులు చించివేయడం జరిగింది. దీనికిగాను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించి ఫ్లెక్సీలు చించేసిన దుండగులను తక్షణమే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొత్తూరు బిజెపి మండల అధ్యక్షులు అత్తాపూర్ మహేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వారితోపాటు కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి ఉన్నారు...

# ఘనంగా మన్నే సతీష్ జన్మదిన వేడుకలు...

శేరిలింగంపల్లి, జులై 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : –ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సుదర్శన్ నగర్ సుప్రీం స్పోర్ట్స్ ఆడిటోరియం అధినేత అన్న (టీజీట్స్ %ఠ% టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్) మన్నె సతీష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆడిటోరియం సభ్యులు మరియు నా తోటి సహోదరులు తమ్ముళ్ళతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థాయి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కర్చర్ల ఎల్లేష్.శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.



# మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పించిన మహేష్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :– శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లో గల జనప్రియనగర్ 5 వ ఫేస్ డి బ్లాక్ లో నివసించే బిజయ నాయక్ కుమార్తె హన్సిక అనే విద్యార్థిని సెయింట్.మార్టిన్ స్కూల్ లో పదో తరగతి చదువుతుంది. ఇటీవల్ల స్కూల్ యాజమాన్యం ఒత్తిడి వల్ల హన్సిక అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంలో స్థానికులు బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్ దృష్టి కి తీసుకెళ్లగా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి 7 లక్షల నష్టపరిహారాన్ని వారి తల్లిదండ్రులకు ఇప్పించినట్లు మహేష్ యాదవ్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమణయ్య,



డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజు, సీనియర్ నాయకులు సురేష్ కురుమ, శ్రీనివాస్ యాదవ్, సాయి రెడ్డ, బిఆర్ఎస్ నాయకుడు ధాత్రి నాథ్ గౌడ్, ఉత్కల్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల సిటిజన్ హాస్పిటల్ ఆసుపత్రిని తనిఖీలు

## -రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్. పుష్ప

శేరిలింగంపల్లి, జులై 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రంగారెడ్డి జిల్లాలోని నల్లగండ్ల సిటిజన్ హాస్పిటల్ ఆసుపత్రి ని శనివారం రోజు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్ . పుష్ప ,విస్తృత తనిఖీ చేశారు. రాష్ట్ర బృందంతో కలిసి ఆసుపత్రి లోని పడకలు , సిబ్బంది వివరాలు ఫైర్ సేఫ్టీ ,బయోమెడికల్ వెస్ట్ , పీసీపీన్ డి టి , తదితర వివ రాలు అనుమతి పత్రలు క్షణ్ణంముగా తనిఖీ చేసి అసుపత్రి లో ధరల పట్టిక , పొగత్రాగరాదు అనే బోర్డులు రెండు భాషల్లో తక్షణమే ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ తనిఖీల్లో రాష్ట్ర కార్యాలయ సిఈఎ టాస్క్ ఫోర్స్ అధికారులు సునీల్ రాజ్ ,



తుమ్మల వెంకట్ రామ్ రెడ్డి , కే . నిరంజన్ రావు , రామ వాణి తదితరులు పాలుగోన్నారు.

# మత్స్యకారులైన గంగపుత్రుల కులవృత్తిని కాపాడండి





సోమాజిగూడ, జూలై 26(నిజం చెప్తాం): మత్స్యకారులైన గంగపుత్రుల కులవృత్తి రక్షణకు జీవో నెంబర్ 98 సవరణ ద్వారా ప్రత్యేక చట్టం చేసి రక్షణ కల్పించాలని కోరారు. శనివారం రోజు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం అసంబద్ధంగా తీసుకు వచ్చిన జీవో నెంబర్ 6/2016, జీవో నెంబర్ 4/2022 ల ఆధారంగా సనాతన సంప్రదాయ మత్స్యకారులమైన బెస్త గూండ్ల గంగపుత్రుల కుల వృత్తిలోని మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల లోకి ఇతర కులాలను అక్రమంగా చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ, చేర్చొద్దని కోరుకుంటూ హైకోర్టులో దాఖలైన పిటిషన్ లను ఒక చోట చేరుస్తూ 2024 లో హైకోర్టు సోషల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్,బీసీ కమీషన్, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖలతో కూడిన ఎక్స్ పర్ట్ కమిటీని ప్రభుత్వానికి సంప్రదాయ మత్స్యకారులైన బెస్త గూండ్ల గంగపుత్రుల మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో ఇతర కులస్థులకు సభ్యత్వాలు ఇవ్వొచ్చా ఇవ్వకూడదా అని తేల్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆ ఎక్స్పర్ట్ కమిటీ రాష్ట్రంలో ఎక్కడా పర్యటించకుండా, ఎవరినీ సంప్రదించకుండా, ఎవరితో చర్చలు జరపకుండా హైకోర్టును , తెలంగాణ ప్రభుత్వాన్ని తప్పుత్రోవ పట్టించిన మత్స్యశాఖ ఎక్స్పర్ట్ కమిటీ , గంగపుత్రుల కుల వృత్తి దోపిడీకి కుట్రలు చేసింది. కేవలం మత్స్యశాఖ మాత్రమే సంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్ర సంఘాలతో, గంగపుత్రుల కులవృత్తి దోపిడీ చేస్తున్న ముదిరాజ్ సంఘాలతో వినతులు స్వీకరించారు . వినతులను తుంగలో తొక్కి, హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి, మత్స్యశాఖ పైన హైకోర్టు లో దాఖలైన కంటెప్ట్ ను తప్పించుకోవడానికి హైకోర్టును, ప్రభుత్వాన్ని తప్పుత్రోవ పట్టించేలా ఎక్స్పర్ట్ కమిటీ నివేదిక పేరుతో గతంలో వచ్చిన జీవోలను ఆధారంగా చూపిస్తూ,బెస్త గూండ్ల గంగపుత్రులు కేవలం చేపల వేట మాత్రమే చేస్తారని చెబుతూ, ముదిరాజులు పలురకాల వృత్తులతో పాటు చేపలు పట్టే వృత్తి కూడా చేస్తారని చెబుతూ కూడా జీవోల ఆధారంగా సభ్యత్వాలు అందరికీ ఇవ్వవచ్చు అనే విధంగా హైకోర్టు ఏర్పాటు చేసిన ఎక్స్పర్ట్ కమిటీ పేరుతో నివేదిక ఇవ్వడమే కాకుండా ఒక కులానికి మేలు చేయడం కోసం అక్రమంగా మెమో నెంబర్: 40/%జు%2/2021 ను 26/07/2025 రోజు విడుదల చేసి గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలతో గంగపుత్రుల సొసైటీలలో అక్రమంగా చొరబడడానికి మత్స్యశాఖ సొసైటీలు, సభ్యత్వాలు చేయకుండా పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాము.ఎక్స్పర్ట్ కమిటీ నివేదిక తప్పుల తడకగా, సంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రుల పొట్టకొట్టి పలురకాల వృత్తులు చేసే వారికి పెట్టే కుట్రలను వెంటనే నిలపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, కార్యదర్శులు ఎర్రబోయిన ప్రవీణ్ గంగపుత్ర, కుంట ప్రవీణ్ గంగపుత్ర, దువ్వల శ్రీకాంత్ గంగపుత్ర, పారుపల్లి సంతోష్ గంగపుత్ర, పూస రవి గంగపుత్ర, సింగారం రవీందర్ గంగపుత్ర, శ్రీశివ గంగపుత్ర, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, గాలి సత్యనారాయణ గంగపుత్ర, విజయ్ గంగపుత్ర తదితరులు హాజరయ్యారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి



జగిత్యాల, జూలై 26 (నిజం చెపుతాం). రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శనివారం రోజున ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో అర్హులైన 4,468 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా 62 మంది లబ్ధిదారులకు 62,07,192 విలువగల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డి ఆర్డిఓ రఘువరన్, ఎంపిడిఒలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా

జగిత్యాల, జూలై 26 (నిజం చెపుతాం). లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచార%శీ% కు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మరియు సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు.ఈరోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో భరోసా సెంటర్ యొక్క పని తీరు మరయు బాదిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పొక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు.భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి గారు మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి



అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారులతో కో-ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.ఈ సమీక్ష సమావేశం లో %జజూ% ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ అనూష ,లీగల్ అడ్వయిజర్ మౌనిక,భరోసా సిబ్బంది సుజాత ,ప్రతిబా, సునీత, లక్ష్మీ పాల్గొన్నారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఆటోమొబైల్ దొంగతనాల ముఠా అరెస్టు





శేరిలింగంపల్లి, జులై 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తీవ్రంగా కృషి చేసి, ఆస్తి నేరాలకు పాల్పడే అలవాటు పడిన నేరస్థుల ఆటోమొబైల్ దొంగతనాల ముఠాను పట్టుకుని, వారి నుండి మొత్తం 17 బైక్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితుల వివరాలు:అల్-షేక్ సోహైల్%ూ%3- షేక్ అహ్మద్,%ూ%4-సల్మాన్ ఖాన్,%జజూ% 1- షేక్ అర్మాన్ చౌస్,%జజూ% 2- అల్మాస్ షేక్,%ూ%2- సోహైల్ అలీ (పరారీలో ఉండటం),%ూ%5- కేస్మత్ అలీ (పరారీలో ఉండటం).కేసు యొక్క వాస్తవాలు: కేసు యొక్క వాస్తవాలు ఏమిటంటే, 16.06.2025న మధ్యాహ్నం 12:30 గంటలకు, శ్రీ నుండి పిటిషన్ అందింది. పుల్యాల ఉమాశంకర్, 05.04.2025న ఉదయం 00:00 గంటల ప్రాంతంలో తన ఇంటి గేటు ముందు తన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్సైకిల్ నంబర్ టీ ఎస్ 07ఎచ్ ఎస్ 1746 ను పార్క్ చేశాడని తెలిపారు. అయితే, ఉదయం మళ్ళీ తనిఖీ చేసినప్పుడు, తన వాహనం దొంగిలించబడినట్లు గుర్తించారు.నిందితుడు అల్ ఒక సాధారణ నేరస్థుడు, మరియు గతంలో అతను ఈ క్రింది విధంగా అనేక కేసుల్లో పాల్గొన్నాడు: 1. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ యొక్క %జతీ. చీశీ. 461/2021 ఖ/ం% 379 ఐ పి సి 2. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ యొక్క %జతీ. చీశీ. 532/2023 ఖ/ం% 379 ఐపీసీ 3. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ యొక్క సీర్. నో. 559/2023 %ఖ/ం 379 ఖూజ 4. జతీ%. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ నం. 560/2023 %ఖ/ం% 379 ఐపీసీ,5. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ క్రి. నం. 565/2023 %ఖ/ం% 379 ఐపీసీ,6. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ క్రి. నం. 567/2023 %ఖ/ం% 379 ఐపీసీ,హైదరాబాద్, సైబరాబాద్ %డ% రాచకొండ పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడే అలవాటు ఉన్న మియాపూర్ పీఎస్లోని %జతీ చీశీ: 884/2025 బ/ం% 303 (2) 317 (2) బి ఎన్ ఎస్ లో అరెస్టు చేయబడ్డాడు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 27 (నిజం చెబుతాం)నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఏసీపీ చక్రపాణి ఎస్ హెచ్ ఓ ఇంచార్జ రామలింగారెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఫిర్యాదు చేసిన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్ రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్, చిల్కనర్ డివిజన్ అధ్యక్షులు నవ కాంత్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, జావీద్, బాబీ, సాయి, సుమిత్, రఘు, సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ా





# బోప్పన్ చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం శ్రావణమాసం బోనాల జాతర

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 27 నిజం చెపుతాం) ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ లో స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం ఘనంగా శ్రావణమాస బోనాల ఉత్సవాలు జరగనున్నాయని ఆలయ కమిటీ ఇన్చార్జ్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చిర్ర సుమన్ శర్మ మాట్లాడుతూ ఉదయము 6 గంటలకు అమ్మవారికి అభిషేకం 7:00కు మహా హారతి తదుపరి బోనాల సమర్పణ మొదలగు పూజ కార్యక్రమంలో ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్, శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి పూజల ప్రభాకర్ గారి సంజీవరెడ్డి, బెల్లంకొండ మల్లేష్ గడ్డి నరసింహారెడ్డి ఏం చంద్రారెడ్డి, సౌల సురేష్, తదితరులు పాల్గొన్నారు



# 2025 సంవత్సరం “మోస్ట్ పాపులర్ వైశ్య మేల్” అవార్డును డా. నరేష్ కుమార్ గజ్జల అందుకున్నారు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 27 (నిజం చెపుతాం)గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన వైశ్య లైమ్లైట్ అవార్డ్స్ లో టి ఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి “మోస్ట్ పాపులర్ వైశ్య మేల్” అవార్డును అందుకున్నారు. వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన, నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు, ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి.ఈ గౌరవాన్ని టి ఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది డా నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్, యెమ్మడి జ్యువెలర్స్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.

# పదవతరగతి ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 27 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డిలి ఉప్పల్ లోని ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో 589 మార్కులు సాధించిన విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐ ఓ జి టి ఇంటర్నేషనల్ సంస్థ వారి రూ.25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి చేతుల ద్వారా విద్యార్థికి బహుకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ ప్రజ్ఞాన్ విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ పదవతరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించి తమ పాఠశాల తో పాటు ఉప్పల్ కి మంచి పేరు తీసుకొచ్చారాని కొనియాడారు. విద్యార్థులు చేతన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజ్ఞాన్ యాజమాన్యం నాణ్యమైన విద్యానందిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ జి టి ఇంటర్నేషనల్ సంస్థ ప్రెసిడెంట్



దుబ్బ లక్ష్మారెడ్డి కోశాధికారి జెట్ట సుధాకర్ రెడ్డి జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి సంస్థ సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి, శామీర్పేట ధర్మారెడ్డి, షేర్ నర్సింహా రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# మేఘన్న అభయస్తం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూలై 26 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలో వీరపాగ రాములు కుమారుడైన దేవేందర్ ఆరోగ్యపరిస్థితి బాగులేక చనిపోవడం జరిగింది. వీరికి భార్య లక్ష్మి,నలుగురు సంతానం కలదు. ఈ విషయాన్ని ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి కి తెలుపగా.... ఆయన మన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి శనివారము మేఘన్న అభయస్తం ద్వారా రూ.5000 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్ యాదవ్, మాజీ సీనియర్ వార్డు సభ్యులు శేసిరెడ్డి,బొల్లె వెంకటయ్య, పిల్లెళ్ల అయ్యన్న, కాటమోని



మునేష్,గువ్వల బాలస్వామి,వీరపాగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను సందర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 26(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని జుక్కల్ శివారులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను శనివారం సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ కళాశాలలో ఎక్కువగా వేరే జిల్లాకు చెందిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అలాగే కళాశాలలో రెండు కోర్సులు మాత్రమే ఉన్నాయని ఇంకా కొన్ని కోర్సులను అందుబాటులో తేవడానికి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతనని ఎమ్మెల్యే అన్నారు అలాగే విద్యార్థులతో మాట్లాడి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు మీ భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్మి ఇంత దూరం చదువుకోవడానికి పంపించారని మంచి చదువులు చదివి మీ



తల్లిదండ్రులు మీ కోసం కన్నా కలలను సహకారం చేయాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సర్దార్ నాయక్, కిషన్ నాయక్, శంకర్ ముదిరాజ్,కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు. సంజీవరెడ్డి

# న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న హైకోర్టు జడ్జి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 26 (నిజం చెపుతాం)శనివారం వనపర్తి జిల్లాలో ఉన్న ఎస్.డి.యం. న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ వేడుకలకు తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వనపర్తి జిల్లాకు విచ్చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైకోర్టు జడ్జిని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా న్యాయస్థానం నుండి సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రెటరీ వి. రజని, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో జన్ సురక్ష క్యాంప్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 26 ( నిజం చెపుతాం) నారాయణపేట మండల పరిధిలోని శాసనపల్లి గ్రామంలో గురువారం ఎస్బిఐ.కౌన్సిలర్లు అనసూయ, వెంకటేష్, బ్యాంక్ మేనేజర్ తో కలిసి జన్ సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ బీమా పథకాల గురించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ లాంటి స్కీములను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట బ్యాంక్ మేనేజర్, ఎస్బిఐ. కౌన్సిలర్లు అనసూయ, వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పీఎంఈజీపి పథకం గురించి అవగాహన కల్పించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూలై 26 (నిజం చెపుతాం)శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పీఎంఈజీపి, పీఎం విశ్వకర్మ పథకాల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపించే పీఎంఈజీపి పథకం గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా నిరుద్యోగ యువత పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గాలు సృష్టించుకోవడానికి సులభతరం అవుతుందని చెప్పారు. పీఎంఈజీపి పథకానికి సంబంధించిన ప్రయోజనాలను తెలియజేసే విధంగా పోస్టర్లను రూపొందించి అన్ని బ్యాంకుల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు.ఇప్పటివరకు జిల్లాలో పీఎంఈజీపి పథకానికి దరఖాస్తు చేసుకొని తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులందరితో సమావేశం ఏర్పాటు చేసి తిరస్కరణ గల కారణాలను వారికి తెలియజేయాలన్నారు. తద్వారా వారు మళ్లీ తప్పులను సరిచేసుకొని కావాల్సిన డాక్యుమెంట్లను సమర్పించి పీఎంఈజీపి పథకాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతారని చెప్పారు. అదేవిధంగా బ్యాంకర్లు చిన్న చిన్న కారణాలతో తిరస్కరణ చేయకుండా, వారికి అవగాహన కల్పించి సవరణలు చేయించి దరఖాస్తులను ప్రాసెస్ చేసే విధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయే బుధవారం నాడు తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారికి ఆదేశించారు.ఈ పథకాలపై నిరుద్యోగులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత జిల్లా పరిశ్రమల శాఖ, తెలంగాణ ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి(కేవీఐ బీ) పై ఉందని కాబట్టి వారు ఆ దిశగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ఏడాది పీఎంఈజీపీ కింద 500 దరఖాస్తులు లక్ష్యంగా పనిచేయాలన్నారు. స్వయం సహాయక మహిళా బృందాలకు కూడా పీఎంఈజీపీ కింద రుణ సౌకర్యం కల్పించే అవకాశం ఉందని వారిని కూడా ఇందులో దరఖాస్తులు చేయించాలని కలెక్టర్ డి ఆర్ డి ఓ పిడికి సూచించారు.అదేవిధంగా పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న 62 దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవి ఏ ఏ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయో తెలుసుకుని తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. సమావేశానికి కె వి ఐ సి ప్రతినిధి హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రామిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ రకాల వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు. సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి ఉమాదేవి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ఎల్ డి ఎం శివకుమార్, కెవిఐబి ప్రతినిధి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 26 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లాలో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు వైద్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో వైద్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో 54 ప్రకారం ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి, జనరిక్ మందుల ప్రమోట్ చేసేలా చూడాలని చెప్పారు. ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని జనరిక్ మెడికల్ స్టోర్ లు ఉన్నాయని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా జిల్లాలో మక్తల్, కోస్గి, నారాయణపేట పట్టణంలో మొత్తం మూడు ఉన్నాయని పీవో భిక్షపతి తెలిపారు. ఇంకా ఆ మూడింటితో పాటు మరికొన్ని జనరిక్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసేందుకు వారం రోజులలో ప్రణాళిక ను తయారు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అప్పక్ పల్లి వద్ద ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జనరిక్ మెడికల్ స్టోర్ ను వీలైనంత తొందరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ స్టోర్ ను డీఆర్ డీ ఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులు, లేదా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులలో ( బీ ఫార్మసీ చేసిన వారు)



ఎవరైనా ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు వైద్యులు జనరిక్ మందులనే రాయాలని ఆయన స్పష్టం చేశారు. వారం రోజుల్లో జనరిక్ మెడికల్ స్టోర్ లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ మొగులప్ప, వైద్య విధాన పరిషత్ నుంచి ఏ వో గంగాధర్, జిల్లా ఆస్పత్రి వైద్యులు శైలజ, ఆదిత్య, ఐఎంఏ ( ఇండియన్ మెడికల్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మసిస్ట్ తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఐ.ఐ.టి,ఎన్.ఐ.టి ల్లో సీట్లు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 26 (నిజం చెపుతాం)వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు, విద్యాలయాల్లో భోజనం చేసే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. వంట గది, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు.శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో గల నర్సింగ్ కళాశాల, మర్రి కుంట వద్ద గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. నర్సింగ్ కళాశాల వసతి గృహంలో వంట గది, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఖచ్చితంగా ఉండాలని, రిజిష్టర్ నిర్వహణ జరగాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వచ్చే వంట సరుకు పై చివరి గడువు తేదీ పరిశీలించాలని, గడువు తీరిన సరుకు, నాణ్యత లేని సరుకు వస్తే తిరిగి పంపించాలని, ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులను సూచించారు. అనంతరం మర్రికుంట వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను సందర్శించారు.గత సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు.ఐఐటి, ఎన్ఐటి లో ఎంతమంది సీట్లు సాధించారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 11 మంది విద్యార్థులు ఐఐటీలో సీటు సంపాదించాలని ప్రిన్సిపల్ వివరించారు. స్పందించిన కలెక్టర్ వచ్చే సంవత్సరం ఈ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సంపాదించే విధంగా బోధన జరగాలని సూచించారు. సీట్లు పొందిన వారిని, అధ్యాపకులను కలెక్టరేట్ లో సన్మానం చేయడం జరుగుతుందని చెప్పారు.9, 11 వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్ తరగతులు నిర్వహించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలియజేశారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు పైథాగ్రస్ సబ్జెక్ట్ బోధించిన కలెక్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కలెక్టర్ సామర్థ్య పరీక్ష నిర్వహించారు. పైథాగ్రస్ సబ్జెక్ట్ లో ప్రశ్నలు వేసి బోర్డు పై సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వేసిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇవ్వడం పై



సంతృప్తి వ్యక్తం చేశారు. ఐఐటి ప్రవేశ పరీక్షల్లో సమస్యలు సులువుగా, త్వరగా సమాధానం ఎలా చేయాలో మెళకువలు నేర్పించారు. ఈసారి అత్యధిక విద్యార్థులు ఐఐటి ఎన్ఐటి లలో సీట్లు సంపాదించాలని



సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఈ సమస్యను పరిష్కరించ లేక పోతున్నారు





మచిలీపట్నం, జూలై 26,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పారిశుధ్యం పడకేసింది. ఒక ప్రక్క వర్షాలు,మరోపక్క దిగజారిన పారిశుధ్యం.దీనికి తోడు రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరు.ఇది పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.గత కొన్ని రోజులుగా ముసురు పట్టి,చెదురు మదురుగా వర్షాలు కురుస్తున్నాయి.మొన్నటి వరకు మండు టెండలతో అల్లాడి పోయిన ప్రజలకు ఈ కాస్త వర్షాలతో కొంత ఉపశమనం కలిగింది.అంతవరకు బాగానే ఉంది.పట్టణంలో ప్రధానమైన రహదారుల్లో కోటా వారితుల్ల సెంటర్ నుండి,మూడు స్తంబాల సెంటర్ వరకు ఒకటి.నిత్యం వేలల్లో తిరిగే జనసంచారంతో సందడిగా కనపడుతుంది.వేళల్లో సంచరించే ప్రజలు,అంతే సంఖ్యలో తిరిగే వాహనాలతో ఎప్పుడు చూసినా రద్దీగా ఉంటుంది.ఇటువంటి రోడ్డుపై చినుకు పడితే చాలు వర్షపు నీరు నిలిచిపోయి కనిపిస్తోంది.ముఖ్యంగా కోటా వారీ తుల్ల సెంటర్ వద్ద వర్షం కురిసినప్పుడల్ల వర్షపు నీరు నిలిచి పోవాల్సిందే.ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే రోడ్డు కంటే కూడా డ్రెయినేజీ ఎత్తులో వుండటమే.దీ నికారణంగ వర్షా కాలంలో ఎప్పుడూ చూసినా వర్షపు నీరు నిలిచి వుండాల్సిందే.ఒక్కొక్కసారి దుర్వాసన కూడా వచ్చిద్ది.అలాగే స్థానిక చల్లారాస్తా సెంటర్ వద్ద కూడా ఇదే ఇబ్బంది.ఇక్కడ కూడా వర్షాకాలంలో ఎప్పుడు చూసినా వర్షపు నీరు నిలిచి వుండాల్సిందే.నిత్యం వేలాది మంది తిరిగే రోడ్డు అధ్వాన్నంగా ఉంటే ఇబ్బంది ఏమిటో తెలియంది కాదు.వేలాది వాహనాలు సంచరిస్తూ,రద్దీగా వుండే ఈ రోడ్డుపై వర్షపు నీరు నిలిచి వుంటోంది.దీని కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.కానీ దీనిని పరిష్కరించటానికి మాత్రం కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం చొరవ చూపటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇప్పటిది కాదనీ,సంవత్సరాల తరబడి ఉంటోందని విమర్శిస్తున్నారు.దీనిపై ఎన్నిసార్లు పిర్యాదు చేసినా అధికారులు స్పందించటం లేదని మండి పడుతున్నారు.అసలు ఈ సమస్యకు పరిష్కారం వుందా లేదా అని ప్రశ్నిస్తున్నారు.ప్రజల ఆగ్రహంలో ఎటువంటి తప్పులేదు.ఎందుకంటే వర్షాకాలంలో అవస్థలు పడుతుంది ప్రజలే కదా మరి.ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి దీనిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తాగుడుకు వ్యతిరేకంగా ఎక్సైజ్ శాఖ అవగాహన సదస్సు...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జులై 26:-కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం ఇండస్ట్రియల్ పార్క్ లో గల యూనివర్సల్ బయో ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ నందు కాకినాడ ప్రొహిబిషన్%ర% ఎక్స్ జ్ అధికారుల చే మద్యం తాగుడుకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామలు పై ఏర్పాటు చేసిన కేర్ జిల్లా కమిటీ మరియు కాకినాడ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో, తక్కువ కాలంలో ఆరోగ్యం పై ఎక్కువ ప్రభావాలు చూపించే మద్యం తాగడంపై అవగాహన కార్యక్రమం ,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామాలు పై అవగాహన కల్పించారు .మరియు డి ఎడిషన్ సెంటర్, నవోదయ వారు నాటుసారే నిర్మూల కార్యక్రమంను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్




ఎక్సజ్ సూపరింటెండెంట్,కాకినాడ ఎం. కృష్ణకుమారి మరియు కాకినాడ నార్త్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. రామ మోహన రావు , ఎస్సైలు వరహాలు మరియు ఎండీ. అలీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించండి





## - పాటంశెట్టి సూర్యచంద్ర “సామాజిక ఉద్యమకారుడు’

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) జులై 26 :-ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం జగ్గంపేటలో జగనన్న కాలనీలో 2900 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని, సుమారు 1000 మంది గృహాలు నిర్మించుకున్నారని సుమారు 500 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని జగనన్న కాలనీలో గోతులు, బురద రోడ్లలో ప్రయాణించలేక, త్రాగడానికి నీళ్లు లేక కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని జగనన్న కాలనీ ప్రజలు తమ సమస్యలు పాటంశెట్టి సూర్యచంద్రకు తెలిపారు.ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మాణానికి ప్రభుత్వం సహకరించిందని రహదారి నిర్మాణం, త్రాగునీటి సదుపాయం చేయకపోవడం వల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు సిమెంట్ రోడ్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైందని ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి సిమెంట్ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సమయం పట్టేలా ఉంటే ప్రజలు రాకపోకలకు వీలుగా ఉండే విధంగా కనీసం రోడ్లమీద క్వారీ డస్ట్ అయినా వేయించాలని, త్రాగునీటి సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులు, పాలకులు వచ్చి జగనన్న కాలనీలో సమస్యలు పరిశీలించి తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# భారత వీరజవాన్ల త్యాగం మరువలేనిది



## - డాక్టర్ అడ్డాల సత్యనారాయణ

కాకినాడ, జూలై 26 (నిజం ప్రతినిధి):కాకినాడ, స్థానిక లక్ష్మీ నారాయణ నగర్ జరిగిన ఈ కార్యక్రమంలో భరతమాత తలపై మెరిసే మంచు కిరీటమైన కాశ్మీర్ కోసం కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో గులాబిలై వికసించిన అమర వీర జవాన్లకు నివాళులు అర్పించే కార్గిల్ విజయ్ దివస్ ను కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో నిర్విహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు.అందరూ భరతమాత చిత్రపటానికి పూలమాలలు అర్పించారు.కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్ విజయానికి 26 వసంతాలు అయ్యాయని, 1999వ సంవత్సరంలో కాశ్మీర్లోని సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి పాకిస్థాన్ ప్రయత్నించగా ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుందని. ఆపరేషన్ విజయ్ గా పిలువబడి 60 రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో ఎంతోమంది వీరజవాన్లను కోల్పోయినామని,నియంత్రణరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం, భారతీయ వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుని ,ఇదేరోజున విజయం సాధించామని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ భారత వీర జవాన్ల త్యాగం మరువలేనిదని, మీత్యాగం వృధాకాదని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసికొవ్వొత్తుల తో నివాళులు అర్పించి,భారత్ మాతా కి జై,జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి ,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చెంచయ్య



బాపట్ల (నిజం చెపుతా ం)ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి ఆదేశాలతోబాబు షూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమం బాపట్ల మండలం అడవి పల్లి పాలెం గ్రామంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి నాయకులు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిన్న పోతుల హరిబాబు ,బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి గారు, ఆంధ్ర రాష్ట్ర వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నక్క వీరారెడ్డి ,బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కటికల యెహోషువ , ఎస్సీ సెల్ బాపట్ల మండల అధ్యక్షులు దేవరపల్లి రవికుమార్ , మాజీ ఎంపిటిసి యర్రాకుల సుబ్బారావు గారు,ఐలాయేసుబాబు , మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ కొండలు గారు, చొక్కా కాశి రావు ,ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వారు మరియు మరి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# ఘనంగా మోడరన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు






ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 26..నిజం చెపుతాం న్యూస్... మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు రామచంద్రపురం బైపాస్ రోడ్డు విజయ్ ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా జరిగాయి. మోడరన్ 'స్ కిక్ స్టార్ట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం హుషారుగా,ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ రెడ్డి శ్రీహరి చౌదరి, డాక్టర్ రెడ్డి సంధ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... విద్యార్థులను తరగతి గదికే పరిమితం చేయకుండా ప్రతి సంవత్సరం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ, బైపీసీ,ఎంఈసి,సీఈసీ గ్రూపులలో అత్యుత్తమ మార్కులు సాధించిన మోడరన్ స్టేట్ ర్యాంకర్స్ ని డాక్టర్ శ్రీహరి,చౌదరి డాక్టర్ సంధ్య అభినందన పూర్వకంగా సత్కరించారు.మోడరన్ విజేతల ప్రపంచం బ్రోచర్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... అత్యధిక ఇంటర్మీడియట్ విద్యార్థులు కలిగిన కళాశాలగానే కాకుండా ఫలితాలలో కూడా అత్యుత్తమ సంస్థగా మోడరన్ నిలవడం ఆనందదాయకమన్నారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఐపీఈ ఫలితాలతో పాటు ఎంసెట్,జేఈఈ, నీట్ పరీక్షల్లో కూడా తమ విద్యార్థులు విజయభేరి మోగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రధారణతో కార్యక్రమానికి హైలైట్ గా నిలిచారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిఎస్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నగదు

## - నిత్యవసర సరుకులు అందజేసిన జనసేనపార్టీ నాయకులు విన్నకోట సురేష్

బాపట్ల( నిజం చెపుతాం)ప్రమాదవశాత్తు పూరి గృహందగ్ధమైన నిరుపేద గిరిజనులైన నక్కా కోటయ్య, ఉర్లమ్మ దంపతులను ప్రభుత్వంతోపాటుగా స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ కోరారు. గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీ లో శుక్రవారం ప్రమాదవశాత్తు నక్క కోటయ్య ఉర్లమ్మ దంపతుల పూరి గృహం దగ్ధమైంది. జనసేన కార్యకర్తలు తెలిపిన సమాచారం మేరకు జనసేన నాయకులు విన్నకోట సురేష్.. సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన గృహాన్ని పరిశీలించి బాధితులైన కోటయ్య ఉర్లమ్మకు జనసేన పార్టీ తరుపున 16 వేల నగదు, మినీ గ్యాస్ సిలిండర్ తో కూడిన స్టవ్వు, పంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీ కృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి దయాసాగర్, కారుమూరి





ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాం

# ఇన్వెస్టర్ సెర్మని కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాడ్జిల పంపిణీ కార్యక్రమం లో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల పట్టణంలోని నారాయణ స్కూల్ లో ఇన్వెస్టర్స్ సెర్మనీ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రధానం చేశారు. లీడర్ షిప్ క్వాలిటీస్ మెరుగుపడే విధంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఏజీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోర్టులో అందించిన చైర్మన్

జడ్చర్ల జులై 26, (నిజం చెపుతాం)ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సూచనల మేరకు వర్షాకాలం కావున ప్రతి ఒక్క కార్మికుడు తడవకుండా వ్యాధులు రాకుండా ఉండాలని ఉద్దేశంతోని మున్సిపల్ కార్మికులకు ఈరోజు రేయిన్ కోర్టులు మరియు బ్లౌజులు అందించడం జరిగినది కావున ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక మరియు జి లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ , కౌన్సిల్ సభ్యులు శ్రీ కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, కోట్ల ప్రశాంత్ రెడ్డి,శశికిరణ్, శ్రీ రహీం, నరేష్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# స్వర్ణ ఆంధ్ర -2047 విజన్ ప్లాన్ యాక్షన్ ప్లాన్



కాకినాడ, జూలై 26 (నిజం ప్రతినిధి): ఆర్థిక అసమానతలను తొలగించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు బంగారు కుటుంబాల సంఖ్యాకు అనుగుణంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లో పీ4, స్వర్ణ ఆంధ్ర -2047 విజన్ ప్లాన్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా క్షేత్రస్థాయి అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటుచేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున ఉన్న కుటుంబాలను పైకి తీసుకురావడం పీ4 ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యం నెరవేరే దిశగా జిల్లాలోని బంగారు కుటుంబాల సంఖ్యాకు అనుగుణంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ గా తాను ఐదు బంగారు కుటుంబాలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పీ4 కార్యక్రమం కింద కాకినాడ జిల్లాలో 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని వచ్చేనెల రెండో వారం నాటికి 80 వేల బంగారు కుటుంబాలు దత్తత తీసుకునే ప్రక్రియ పూర్తిచేసే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సచివాలయం స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి ఉద్యోగితో పాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఆయా శాఖల శాఖల పరిధిలోని సంపన్నులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార ఇతర సంస్థల ప్రతినిధులకు పీ4పై అవగాహన కల్పించి బంగారు కుటుంబాలను దత్తతు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర -2047 విజన్ ప్లాన్ కు సంబంధించి జిల్లా యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా ప్రతి నెల ఇండికేటర్స్ వారిగా ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో జె. వెంకటరావు, జిల్లా ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ కంబాలపల్లి పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీవారిచే టీ షర్ట్ పంపిణీ





**- ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి జడ్.పి.హెచ్.ఎస్ కంబాలపల్లి పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ మహబూబాబాద్ వారిచే ఉచిత టీ షర్ట్ పంపిణీ**

**- అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు మరియు 1996-97 తక్షశిల పబ్లిక్ %ూజ% విద్యార్థులు రామసహాయం జయకర్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది**

మహబూబాబాద్,జులై,26, (నిజాం న్యూస్)జడ్.పి.హెచ్.ఎస్ కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యులు %+% లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా జి ఉప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భముగా పాఠశాల విద్యార్థుల కు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు వీరిని ఆదర్శం గా.తీసుకొని ఇంకా కొంత మంది ముందుకు రావాలాన్నారు తమ.సంస్థ ప్రభుత్వ పాఠశాల చదువే పేద పిల్లలకు సహాయం చేయడంలో తమ సంస్థ పని చేస్తుంది అన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి ఒకే డ్రెస్ కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని విద్యార్థులకు కూడా టీ షర్ట్స్ ఉండాలనే దృఢ సంకల్పంతో సాధ్యమైనంత వరకు అన్ని పాఠశాలలకు ఏకరూప టీ షర్ట్స్ ను అందజేయాలని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్ణయించుకుంది. దానిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీ షర్ట్స్ ను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం సోహన్ బి శ్రీనివాస్ రావు, అవునూరి రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, ఝాన్సీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్ రాధిక సువర్ణ శ్రీజ , కవిత మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు %ు% ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.. జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్...



జడ్చర్ల జులై 26, (నిజం చెపుతాం) శనివారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో సిడిఎంఏ హైదరాబాద్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమానికి జడ్చర్ల మున్సిపల్ కార్మికులు బయలుదేరినారు ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల%ు% ఉద్యోగుల పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం( 2) పి ఆర్ సి లో కనీస వేతనం 26,000 లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్ర ప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 124 ప్రకారం 24,500 ఇవ్వాలని, మరియు జడ్చర్ల మున్సిపాలిటీలో 2012 నుంచి 2014 వరకు కార్మికుల ఉద్యోగుల వేతనాల్లో కట్టింగ్ చేసిన ఈపీఎఫ్ రూపాయిలు నేటి వరకు కూడా కార్మికుల వ్యక్తిగత ఈపీఎఫ్ అకౌంట్లో జమ చేయలేదని, 2012 నుంచి 2025 వరకు దాదాపు 46 మంది కార్మికులు చనిపోయారు, వారి కుటుంబాల కూడా ఈపీఎఫ్ నుండి రావాల్సిన బెనిఫిట్స్ రాలేదని మిగిలిన వారికి అకౌంట్లో జమ కాలేదని దీనిపై సిడిఎం కి కూడా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయబోతున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షులు విద్యాసాగర్, యాదమ్మ,శివలీల, స్వరూప, అరుణ్ కుమార్, శ్యామల, అనూష, అరుణ, యాదమ్మ తదితరులు బయలుదేరారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యార్థి అవగాహన సదస్సు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 26(నిజం న్యూస్) బిఆర్ఎస్ సీనియర్ నేత %ు% నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు..బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర గారి ఆధ్వర్యంలో.ఉప్పల్ మల్లాపూర్ వేదికగా జరుగుతున్న బిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి విద్యార్థి అవగాహన సదస్సు సమావేశంలో పాల్గొన్న నర్సంపేట బీఆర్ఎస్వీ నాయకులు..- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు .- బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని %ు% అందజేసిన సంక్షేమ పథకాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న నేటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా.ఎన్నికల సమయంలో విద్యార్థిని విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి %ు% ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి..విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు సరైన రీతిలో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పబోతున్నామని టిఆర్ఎస్వి రాష్ట్ర విద్యార్థుల సమావేశం వేదిక ద్వారా తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ కన్వీనర్ సదరం వినయ్ కుమార్, పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్, టిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు కందికొండ తిరుపతి, బిఆర్ఎస్వి నాయకులు కాలే రాజు, ఎర్నం మధుసూదన్,పొనకంటి రవీందర్ ,బానోతు సురేష్ నాయక్,ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నారు..లి

# విద్యార్థుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష




**- (పొగాకు రహిత సమాజం కొరకు పాఠశాల విద్యార్థుల ర్యాలీ)**

జడ్చర్ల జులై 26, (నిజం చెపుతాం) పాఠశాల పరిసర ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తులు నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాయి. విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ ఉత్తర్వులతో నేడు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గల సంస్కార్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్లకార్డ్స్ చేత పట్టుకొని చేయొద్దు చేయొద్దు కుటుంబాన్ని ఆగం చేయొద్దు, నిషేధిద్దాం నిషేధిద్దాం పొగాకు వాడకాన్ని నిషేధిద్దాం, స్మోకింగ్ త్రిల్స్ బట్ ఇటు కిల్స్లి , లిమానాలి మానాలి పొగాకు వాడకం మానాలి మానాలి మానాలి పొగాకు అమ్మకం మానాలి అనే నినాదాలు చేస్తూ కొత్త బస్టాండ్ సమీపంలోని ఫ్లైఓవర్ క్రింద మనోహరంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్తులో పొగాకు అనే మహమ్మారి జోలికి పోకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అదేవిధంగా గ్రామంలోని యువత మరియు పెద్దవారు పొగాకు వాడకూడదని పొగాకు వాడకం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శిల్ప, యాజమాన్య సభ్యులు జి.రాధిక ,సందీప్ గడ్డం, ఎ.తేజ శ్రీ, కె.కళ్యాణ్ ,ఉపాధ్యాయులు కిరణ్మయి, సంధ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి..





తొర్రూరు జూలై26 (నిజం చెప్పుతాం) దేశ రక్షణ కోసం పాటుపడే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయరత్నమాల తెలిపారు.కార్గిల్ విజయ దివస్ ను పురస్కరించుకొని మేరా యువభారత్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.అమర సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు శత్రుదేశంపై అసమాన పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. శత్రు సైనికులను మట్టుబెట్టి ఆపరేషన్ విజయ్ ను విజయవంతం చేశారన్నారు. ఎందరో సైనికుల త్యాగాల ఫలితంగా భారత్ సురక్షితంగా ఉందని, వారి త్యాగాలను ఏటాస్మరించుకోవాలన్నారు. యువత, విద్యార్థులు దేశభక్తుని పెంపొందించుకోవాలని, సైన్యంలో చేరి సేవలు అందించేందుకు ముందు వరసలో నిలవాలని కోరారు.

# హరిహర వీరమల్లు విజయోత్సవ వేడుకలు



ములుగు జిల్లా ప్రతినిధి, జూలై 26,(నిజం చెపుతాం) పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు రిలీజ్ అయి విజయం సాధించినందుకు మూడో రోజు థియేటర్ లలో పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం నిర్వహించి అభిమానులు సంబరాలు నిర్వహించారు. రెబ్బల లక్ష్మణ్ యూత్ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దియేటర్ వద్ద అభిమానుల సమక్షంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింల పాలనలో సనాతనధర్మం పరిరక్షణ కోసం వీరమల్లు అనే యోధుడు పాత్రలో ఎపి డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ హీరో పవన్ కళ్యాణ్ నటించిన సినిమా హరివార వీరమల్లు బారీ విజయం సాధించిన సందర్భంగా, పవన్ కళ్యాణ్ అభిమానులకు పండగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రెబ్బల లక్ష్మణ్ యూత్ సభ్యులు, జనసేన పార్టీ ఇంచార్జి రెబ్బల లక్ష్మణ్, మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు , వీర అభిమాని లక్ష్మణ్ ,నూతి రాజేష్ , ప్రణయ్ , ఉమేష్ యాదవ్ , ప్రదీప్, లాలూ భాయ్ అభిమానులు పాల్గొన్నారు.ం

# మహబూబాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలికి గణిత విభాగంలో డాక్టరేట్ ...!!



మహబూబాబాద్/ జులై 26. టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మహబూబాబాద్ మోడల్ స్కూల్ లో సౌజన్య మారపాగ పి.జి.టి ( గణితం) ఉపాధ్యాయురాలు గీతం యూనివర్సిటీ విశాఖపట్నం గణితం విభాగంలో డాక్టరేట్ సాధించారు. డాక్టర్ ఎం ఎం సందీప్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో" ఎఫిషియన్ట్ మల్టీ పాయింట్ ఇటరాక్టివ్ మెథడ్స్ ఫర్ ఎనలైజింగ్ ద సొల్యూషన్ టు నాన్ లినియర్ ఈక్వేషన్ అండ్ దేర్ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సౌజన్య సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన గీతం యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఎంపీ. భరత్ విశాఖపట్నం, వైస్ ఛాన్సలర్ నవీద్ నారాయణ చేతుల మీదుగా సౌజన్యకు పిహెచ్డి పట్టాను ప్రధానం చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# రాష్ట్ర అవార్డు గ్రహీతను సన్మానించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 26(నిజం న్యూస్) నర్సంపేట జూనియర్ కాలేజ్ అభివృద్ధి చేసి, విద్యార్థుల ఎదుగుదలకు సౌకర్యం కల్పించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కాలేజ్లి నర్సంపేట ప్రిన్సిపల్ సంపత్ కుమార్ రాష్ట్ర బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు తీసుకున్న సందర్భంగా వారిని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ 303 డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్లి గారు మర్యాదపూర్వకంగా కలిసి 1984-86 విద్యార్థుల తరుపున సన్మానించడంలి జరిగింది... ఈ సందర్భంగా డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూలి గత సెప్టెంబర్ లో 1984- 86 జి జే సి బ్యాచ్ సభ్యులు మరియు 1983- 84 ఎస్ ఎస్ సి బ్యాచ్ సభ్యుల నుండి 85000/- రూపాయల విలువైన మధ్యాహ్న భోజనం సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత సేవలందించాలని తెలిపారు....

# బాలు నాయక్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

మహబూబాబాద్,జులై, 26, ( నిజం న్యూస్ )మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో అన్నదానం చేసిన బాలునాయక్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్, మహాత్మాగాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, మదర్ తెరిసా మెమోరియల్ శాంతి అవార్డు గ్రహిత, మహాత్మ జ్యోతిరావు పూలె నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత, నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత ప్రముఖ సామజిక వేత్త, అందరివాడు,భూక్య బాలు నాయక్ గారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో నిరుపేదలకు అనాధలకు, యాచాకులకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఆహారం మరియు పండ్లు పంపిణీ చేశారు ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక ఏం.యల్.ఏ. డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎంపి పోరిక



బలరాం నాయక్ మరియు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను అక్కున చేర్చుకోవాలని అన్నారు, వీరి కొరకు ప్రభుత్వం ఒకపునరావాస కేంద్రాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి వారికి తోడ్పాటు అందించాలని కోరారుఈ యొక్క కార్యక్రమంలో సంస్థ చీఫ్ అడ్వైసర్ రూపురెడ్డి నవీన్ రెడ్డి కో–ఆర్డినేటర్ గుగులోత్ వేణు గోపాల్ , ఆర్గనైజర్ అనుముల సాయి కుమార్, అడ్వైసర్ యస్.కే. భషిరుద్దీన్, జాయింట్ సెక్రటరీ భూక్య రాంబాబు నాయక్, ట్రెజరర్ భూక్య స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు

# జనార్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

గూదూరు ప్రతినిధి జులై 26 నిజం చెబుతాం గూదూరు మండలం దస్రు తండా వాసి గుగులోత్ జనార్ధన్ గారు ఇలీవలే హైద్రాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలోస్వర్గస్థులయ్యారుఈ విషయం తెలుసుకున్నబి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ వారి ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసిం,





మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, నూకల సురేందర్, బానోత్ నరసింహ నాయక్, చిదురు వెంకన్న,రహీంపాషా,సంపంగి రాములు, కోడి రవి బెజ్జం రమేష్, భూక్య సురేష్, బోద ఎల్లయ్య, బాషిపాక నవీన్ కుమార్,గోపి,జానీ, సతీష్ మరియు మండల ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

# డఫోడిల్స్ పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు






**- జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం**
**- డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**
**- ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 26(నిజం న్యూస్)జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.శనివారం నర్సంపేట దోఫోడిల్స్ పాఠశాలలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు చేర్మెన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా అమర జవాన్లకు నివాళులు అర్పించి ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...కార్గిల్ యుద్ధం మన భారత సైనికుల అసాధారణ ధైర్యానికి చిహ్నమని.దేశాన్ని కాపాడేందుకు వారు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని.ఈ విజయ్ దివస్ అంటే కేవలం ఓ యుద్ధ జయమే కాదు%ా% అది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం.యువతలో దేశ ప్రేమ, కర్తవ్య భావన పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు కీలకమని వివరించారు.విద్యార్థులందరికి కార్గిల్ యుద్ధ నేపథ్యం, సైనికుల ప్రాణత్యాగాల గురించి అవగాహన కల్పిస్తూ, దేశాన్ని మించిన ధర్మం లేదని జవానులకు సెల్యూట్ అని అన్నారు.అనంతరం ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న. చలో హైదరాబాద్...



**- లంబాడ భాష గోరు బోలిని అధికారికంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ 8వ షెడ్యూల్లో చేర్చాలి.**
**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వ్యవస్థాపక సభ్యులు జాటోత్ బాలు నాయక్**

తొర్రూరు జూలై26.(నిజం చెప్పుతాం) లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగిందని. ఈరోజు లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వ్యవస్థాపక సభ్యులు . జాటోత్ బాలు నాయక్ అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన. కుల గణనలో ఎస్టీ. లంబాడ జనాభాను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు తండాలను గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి అని అన్నారు. ఎస్టీలు. సాగు చేసుకుంటున్న లావణ్య. సీలింగ్ భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టం చేసి పట్టాలి వాళ్ళని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో . 5 షెడ్యూలలో ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు 100% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మెల్యే ఎంపీల స్థానాలు పెంచే పునర్విభజనలో రాష్ట్ర జనాభా యూనిట్లో కాకుండా జిల్లా ఆధారంగా ఎస్టీలకు. ఎమ్మెల్యే ఎంపీ రిజర్వేషన్ సీట్లు కేటాయించాలని ఆయన అభివర్ణించారు. ఎస్టీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం. ఏడు శాతం నుంచి పెరిగిన జనాభా ఆధారంగా 14 శాతం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లంబాడా భాష గోరు బోలిని అధికారికంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు మరియు తదితర సమస్యలపై రాష్ట్ర కేంద్ర ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీల పునర్నిర్మాణం పై చర్చ జరుగుతుంది. ఈ సమావేశంలో. నియోజకవర్గ స్థాయి నాయకులు ధరావత్ భీమా నాయక్. గూగుల్ నరేందర్ నాయక్. జాటోత్ రాములు నాయక్. మహిళా ఈ భాగం రాష్ట్ర నాయకురాలు. జాటోత్ లక్ష్మీబాయి. లావణ్య శిరీష పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి కాలువలలో..చెత్త వేయరాదు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్

రామగుండం జూలై 26,( నిజం న్యూస్) మురుగు నీటి కాలువల్లో చెత్త వేయవద్దని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రజలను కోరారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా.. శనివారం వివిధ డివిజన్ లలో చేపట్టిన మురుగు నీటి కాలువల్లో పూడిక తీత పనులను ఆయన పర్యవేక్షించి స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాలలో నివసిస్తున్నవారు కాలువ లో చెత్త,ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన మురుగు నీరు సాఫీగా ప్రవహించకుండా అడ్డుపడి వర్షాకాలంలో వరదలతో పాటు నిత్యం చుట్టు ప్రక్కల దుర్గంధం వ్యాపిస్తుందని అన్నారు.కావున ప్రజలు సహకరించి కాలువలు,రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని కోరారు.గాంధీ నగర్ లోని గోశాల ను సందర్శించి మున్సిపల్ వాహన సేవలు ఉపయోగించుకొని క%శీ%పోస్ట్ యార్డ్ కు వ్యర్థాలు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా విలీన గ్రామమైన లింగా పూర్ లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులతో పాటు రోడ్ల ప్రక్కన పెరిగిన తుమ్మ చెట్లు, పొదలు తొలగించి శుభ్రం



చేశారు.ఫైవ్ ఇంక్ లైన్ బస్ స్టాప్ ఆక్రమించిన వారిని ఖాళీ చేయించి, ఆవరణ అంతా శుభ్రం చేయించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారు.ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక పెద్ద కాలువ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో..సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్, మెప్మా సి ఓ లు ప్రియ దర్శిని,శమంతకమణి, వార్డు అధికారులు,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,ఆర్ పి లు, స్వశక్తి మహిళలు, సానిటరీ జవాన్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఏ మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**- గిరిజన జర్నలిస్ట్ లు ఐక్యత అభినందనియం**
**- డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిఎంహెచ్ఓ రవి రాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణ వేణి**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 26 (నిజం న్యూస్) ఆగస్టు 08న మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణ వేణి లు మహాసభ ల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం సమాజం పట్ల మరింత విశ్వాసం పెంచాలని అన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తేజవత్ రవి నాయక్,



మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు , గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, భూక్య మోహన్,తేజవత్ శ్రీనివాస్ నాయక్,బోడ శ్రీనివాస్ నాయక్, బోడ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





రామగుండం జూలై 26, (నిజం న్యూస్) ఎన్ ఐ ఎఫ్ టి ఈ ఎం,ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో.. సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్మహిళా సంఘాల ద్వారా.. జామ్ తయారీ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్ ఎఫ్ టి ఈ ఎమ్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ఈత,తాటి చెట్లు ఉన్నాయి, దిగుబడి ఎంత అవుతుంది,జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు వల్ల గీత కార్మికులకు ఎటువంటి లాభం కల్గుతుందో స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద,100 లీటర్ల తయారీ సెంటర్ లను 6 నెలల పాటు,నడపాలని అన్నారు.ఈత చెట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో..జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిఎం.కాళిందిని, ఎక్సైజ్ సూపరింటెంట్ మహిపాల్ రెడ్డి , ఎల్.డి.ఎం.వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన్డే వర్క్ షాప్ ఆన్ సెంట్రల్ స్కీమ్స్ కార్యక్రమ నిర్వహణ

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 26(నిజం చెపుతాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో మేరా యువభారత్ వరంగల్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ స్కీమ్స్ పై విద్యార్థులకు ఒక వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా బాధ్యులు శ్రీ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ డైట్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని అలాగే కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మరో ముఖ్య అతిథి అన్వేష్ చింతల మాట్లాడుతూ యువభారత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వాటిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఫైనాన్షియల్ లిటరసీ పై భాస్కర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వర్క్ షాపు హాజరైన విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవీలాల్ ( సూపర్ ఇంటిటెంట్ ఆఫ్ మేరా యువభారత్ ములుగు జిల్లా ) హరికృష్ణ (ఐ సి టి ఎస్ ) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. వెంకటయ్య. డాక్టర్ డి నవీన్ (స్పోర్ట్స్ సెల్ ఇంచార్జ్ ), డాక్టర్ పి. జ్యోతి ( ఐక్యవేసి కోఆర్డినేటర్), కనీస్ ఫాతిమా ( ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్) తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రగతి మార్గ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గా ఎల్. సంగీత్ చౌహాన్

గూడూరు ప్రతినిధి జులై 26 నిజం చెబుతాం ప్రగతి మార్గ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ఎల్. సంగీత్ చౌహాన్ త్వరలో పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి సేవా కార్యక్రమాలను స్వగ్రామమైన గూడూరు మండలం, కొబల్ తండా గ్రామపంచాయతి లో ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా



చిన్ననాటి గ్రామమైన కొబల్ తండాలోనే సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతాను. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నుండి, ఆర్థికంగా బలహీన వర్గాల వరకు, వివిధ రంగాల్లో సేవలు అందించేందుకు మా సొసైటీ కట్టుబడి ఉంది," అన్నారు.ప్రజల అభివృద్ధి కోసం గ్రామస్థాయిలో ఆరోగ్య, విద్య, స్వచ్ఛత, ఉపాధి, స్ఫూర్తిదాయక కార్యక్రమాల ద్వారా సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.